నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
ఆదివారం | 29 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

వేతన ఒప్పందం పట్ల 'రాక్‌వూల్' మొండి వైఖరి



నవతెలంగాణ-జహీరాబాద్

స్థానికంగా గల రాక్‌వూల్ పరిశ్రమ యాజమాన్యం గత కొన్ని నెలలుగా వేతన ఒప్పందం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి ంచడం పట్ల కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి రెండోజు శనివారం కూడా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాక్‌వూల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్య దర్శి నారాయణ మాట్లాడుతూ.. 8 నెలలు గడుస్తున్నా వేతన ఒప్పందం పూర్తి చేయకుండా పరిశ్రమ యాజమాన్యం కాలం వెళ్లదీస్తూ నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందన్నారు. ఇందుకు నిరసనగా రెండ్రోజులుగా డిమాండ్స్ బ్యాడ్జలతో కూడిన నల్ల రిబ్బన్లను ధరించి గేట్ వద్ద నిరసన తెలిపి .. అనంతరం డ్యూటీలకు హాజరవుతున్నట్టు తెలిపారు. శయాజమాన్యం తన వైఖరి మార్చుకోవాలని లేని పక్షంలో కార్మికుల ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శివరమరావు, మంజూరు, పీరప్ప, లతీఫ్, శ్రీకాంత్, నారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతాండాలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని పెద్దమ్మతాండా గ్రామంలో ప్రభుత్వ ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేసిన నూతన ఆర్వో ప్లాంట్‌ను రాష్ట్ర పరిశ్రమల మౌలిక అభివృద్ధి సంస్థ చైర్మెన్ నిర్మల జయప్రకాష్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమ న్నారు. అందులో భాగంగానే ప్రత్యేక నిధుల ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కాగా మండలంలోని గంగారం, సైదాపూర్ గ్రామాలకు కరెంటు సబ్‌స్టేషన్ మంజూరు అయ్యాయన్నారు. అదేవిధంగా రైతు రుణమాఫీ కాని వారు అధైర్య పడొద్దని.. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రుణమాఫీ జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వ ఆఫీసుల వెంట తిరుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ వై.ప్రభు, సీడీసీ చైర్మెన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల కోసం... కదం



- ఉమ్మడి మెదక్ వ్యాప్తంగా ఆందోళన
- శ్రమ దోపిడీని ప్రశ్నించిన కార్మికవర్గం
- మండుటెండలో కలెక్టరేట్ల ముందు ధర్నా
- రెగ్యులరైజ్‌కు నోచని నాన్ పర్మినెంట్ కార్మికులు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాలు ఒక్కటే
- కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి
- వేతనాలు పెంచకపోతే ఉద్యమం తీవ్రతరం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి. కాంట్రాక్టు వర్కర్స్, నాన్ పర్మినెంట్ ఎంప్లాయిన్‌ను పర్మినెంట్ చేయాలి. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలి. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలివ్వాలి. కార్మిక చట్టాలను అమలు చేయాలి. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యుటీ అమలు చేయాలి. అపాయింట్‌మెంట్ లెటర్స్, గుర్తింపు కార్డు, పే స్లిప్పులివ్వాలి 8 గంటల పని విధానం అమలు చేయాలి. అదనపు పనికి అదనపు వేతనం చెల్లించాలి. 1979 అంతరాష్ట్ర వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి" అంటూ కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున కదం తొక్కారు. జాతీయ స్థాయిలో చేపట్టిన పోరాట కార్యక్రమంలో భాగంగా శనివారం సంగారెడ్డి, సిద్దిపేట, మెదక కలెక్టరేట్ల ఎదుట వేలాది మంది కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సంగారెడ్డిలో మండుటెండల్లో సైతం కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించారు. కనీస వేతనాలు పెంచకపోతే రాబోయే కాలంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు హెచ్చరించారు.

విధానాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు తేడాలేదు

: జే.మల్లిఖార్జున్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు

కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరించడంలో గతంలోని బీఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు పెద్ద తేడా ఏమీలేదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్ అన్నారు. కలెక్టరేట్ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మాసంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, నాన్‌పర్మినెంట్ ఉదోృగ, కార్మికుల సమస్యలపై క్యాంపెయిన్ చేయాలని జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా 28న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి చేపట్టామన్నారు. ఈ నెల 30న హైదరాబాద్‌లోని కార్మిక భవన్‌ను ముట్టడిస్తామని పేర్కొన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాల్లో మార్పు చేశారని విమర్శించారు. 29 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని గుర్తు చేశారు. కనీస వేతనానికి గ్యారంటీ లేకుండా చేశాడని పేర్కొన్నారు. 8 గంటల పని దినానికి బదులు 12 గంటల పనిదినం ప్రవేశపెట్టిందన్నారు. పర్మినెంట్ వ్యవస్థను, హక్కులను పూర్తిగా రద్దు చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల తెలంగాణలో పర్మినెంట్ వర్కర్స్ సంఖ్య తగ్గి నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సంఖ్య 95 శాతానికి పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 1979లో అంతరాష్ట్ర వలస కార్మిక చట్టం అమలు చేయాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట ప్రాంతాల్లో లక్షా యాభైవేల మంది వరకు కాంట్రాక్టు వలస కార్మికులున్నారన్నారు. వీరందరిలో పరిశ్రమల యాజమాన్యాలు 12 గంటల పనిచేయించుకుంటూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. కుటుంబం లేని ప్రధాన మంత్రి తన షూట్లు, బూట్ల కోసం కోట్లు ఖర్చు పెడుతున్నాడని, సంపదను సృష్టిస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు మాత్రం కనీస వేతనాలు ఇచ్చేందుకుఉ ఇష్టపడట్లేదన్నారు. రోజుకు రూ.172 రూపాలయ వేతనం సరిపోతుందని మోడీ చెప్పడంలో అర్థమేమిటని నిలదీశారు. రాబోయే కాలంలో కార్మిక వర్గం మరింత సమరశీలంగా పోరాడాల్సిన అవసరముందన్నారు.

ఎమ్మెల్యేలకు లక్షల జీతాలు... మాకు పస్తులా:

బి.మల్లేష్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి

ఎమ్మెల్యేలకు నెలకు రూ.2.50 లక్షలు, మంత్రులకు రూ.4.50 లక్షల జీతాలు తీసుకుంటూ కార్మికులకు మాత్రం కనీస వేతనాలు ఇచ్చేందుకు మనసు రావట్లేదని ప్రశ్నించారు. ఏసీల్లో కూర్చేనే వాళ్లు లక్షల్లో జీతాలు తీసుకుంటూ సంపదను సృష్టిస్తూ కాయకష్టం చేస్తున్న కార్మికుల్ని మాత్రం పస్తుల్లో ఉంచుతారా అని నిలదీశారు. గత ప్రభుతం పదేళ్లు కనీస వేతనాల్ని పెంచలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దారిలో జీవో ఇచ్చి వేతనం పెంచకుండా మోసం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లాలో లక్షా 80 వేల మంది కార్మికులుండగా వారిలో లక్షా 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులే ఉన్నారన్నారు. వారిలోనూ అత్యధికంగా వలస కార్మికులున్నారన్నారు. వారి కోసం చట్టాలున్నా వాటిని ఏ యజమాని కూడా అమలు చేయట్లేదన్నారు. 12 గంటలు పనిచేయిస్తూ రూ.12 వేల జీతం కూడా ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. వలస కార్మికులకు స్థానికంగా నివాస సదుపాయం, పిల్లలకు చదువు, రవాణా ఖర్చులు, ప్రమాదాలు జరిగితే ఆదుకునే పరిస్థితి లేదన్నారు. సీఐటీయూ పోరాటాల వల్ల కొన్ని పరిశ్రమల్లో మాత్రమే మెరుగైన వేతనాలు ఇప్పించగల్గుతుందన్నారు. కార్మికులు సంఘటితంగా పోరాడి హక్కుల్ని కాపాడుకోవాలన్నారు. ఈ నెల 30న జరిగే కార్మిక భవన్ ముట్టడికి పెద్ద ఎత్తున కార్మికులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ధర్నా కార్యక్రమం వద్దకు కలెక్టరేట్ ఎఓ పరమేశ్ వచ్చి కార్మిక నాయకుల నుంచి వినతి పత్రం తీసుకున్నారు. యూనియన్ ఇచ్చిన వినతి పత్రాన్ని కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య, పాండురంగారెడ్డి, ప్రవీణ్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు మహిపాల్, ఎం.యాదగిరి, బాగారెడ్డి, జిల్లా నాయకులు బాబురావు, నాగేశ్వర్‌రావు, సురేష్, మల్లేశం, కొండల్‌రెడ్డి, శోభ, అమ్మ రమాదేవి, రాజు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అందోల్ మాజీ సర్పంచ్ మృతి

అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్‌లు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మాజీ సర్పంచ్ రాచకొండ శారద అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మఠం బిక్షపతిలు మృతురాలు సగృహానికి వెళ్లి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మృతురాలి కుమారుడు కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్‌ను పరామర్శించారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

231 కేసుల పరిష్కారం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిఫ్ కోర్టు పరిధిలో మొత్తం 231 కేసులు పరిష్కరించినట్టు మున్సిఫ్ కోర్టు జడ్జి ధనలక్ష్మి తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిష్కరించిన కేసుల్లో క్రిమినల్ కేసులు 220, సివిల్ కేసులు 2, పి ఎల్ సి కేసులు 9 అని తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను కక్షిదారులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. లోక్ అదాలత్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాతి గౌడ్, సీనియర్ న్యాయవాదులు పిజె విటల్ రెడ్డి, నారాయణ రెడ్డి,కృష్ణారెడ్డి, శ్రీకాంత్, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెల్లాపూర్ లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

నవతెలంగాణ-రామచంద్రాపురం



స్వచ్ఛత హి సేవ -2024 లో భాగంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ వార్డు కార్యాలయంలో శనివారం పారిశుద్ధ్య సిబ్బందికి హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటి, ఘనపూర్, కర్దానుర్, ముత్తంగి, పోచారం గ్రామాలకు చెందిన పారిశుద్ధ్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజలింగం, వార్డు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రేజింతల్ పాఠశాలలో నో బ్యాగ్ డే



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సఫియా సుల్తానా మాట్లాడుతూ.. నో బ్యాగ్ డేలో భాగంగా విద్యార్థులకు గ్రాస్ మోటార్ స్కిల్స్, ఫన్ గేమ్ మెమరీ టెస్ట్, నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, జ్యోతి విద్యార్థులు ఉన్నారు.

ఆయుర్వేద వైద్యశాల డాక్టర్‌గా సబితా పాటిల్

నవతెలంగాణ-చౌటకూర్



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్మాన్ యునాని వైద్యాధికారిగా డా.సబితా పాటిల్ నియమితులయ్యారు. రేగోడ్ మండలం నుంచి డిప్యూటేషన్ పై ఆమె ఇక్కడకు వచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం ఫార్మటిస్ట్ నర్సయ్య ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ఓ అజీమ్, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జోగిపేట పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడి మృతి



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణ వర్తక సంఘం అధ్యక్షులు నార్ల శంకర్ గుప్తా అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. జోగిపేట పట్టణానికి చెందిన ఆయన.. అనేక ఏండ్లుగా స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో కమిషన్ ఏజెంట్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కూడా విధులు నిర్వర్తించారు. శనివారం సాయంత్రం జోగిపేటలోని ఆర్యవైశ్య స్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు, వర్తక సంఘం సభ్యులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు నిరంతరాయంగా పనులు చేస్తుండడంతో.. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో కార్మికులకు పలు పరీక్షలు చేసి.. అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, మున్సిపల్ కమిషనర్, ఆనంద్ స్వరూప్ సెట్కార్, దారం శంకర్ సెట్, జగ్జీవన్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన పలువురు పారిశుధ్య కార్మికులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అబ్దుల్ మజీద్, వివేకానంద, రాజేష్, హన్మాండ్లు, డాక్టర్ అరవింద్, వైద్య సిబ్బంది మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-న్యాల్‌కల్

133 కెవి విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు (ఆదివారం) అన్ని సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ అర్జున్ తెలిపారు. నేటి ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ప్రకటించారు. అంతరాయానికి ప్రజలు సహకరించాలన్నారు.



పీఆర్టీయూ నూతన కమిటీ ఏకగ్రీవం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్లో పీఆర్టీయూ మునిపల్లి మండల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడిగా చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గా గంధం మల్లికార్జున్ అసోసియేట్ అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా కిష్టయ్య కార్యదర్శిగా సిద్దేశ్వర్ మహిళా ఉపాధ్యక్షురాలిగా జ్యోతి, మహిళా కార్యదర్శి గా అనంతలక్ష్మి లను ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్, ఎన్నికల అధికారులుగా ప్రవీణ్ కుమార్, ప్రకాష్‌లతో పాటు వివిధ మండల నాయకులు మునిపల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లలో కేంద్ర వాటా పెంచాలి

హక్కుల సాధనకు వికలాంగులంతా ఉద్యమాలకు సిద్ధమవ్వాలి

ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య

కేకే భవన్‌లో ప్రారంభమైన జిల్లా మహాసభలు



నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగుల పెన్షన్‌లో కేంద్ర వాటా పెంచాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. అలాగే హక్కుల సాధన కోసం వికలాంగులంతా కలిసి ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు కేవల్‌కిషన్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు యం. బస్వారాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికంగా ఎన్పీఆర్డీ పతాకాన్ని బస్వారాజు ఆవిష్కరించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన అడివయ్య మాట్లాడుతూ.. దేశంలో తిండి లేక 10 కోట్ల మంది అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని అన్నారు. నిత్యావసర సరకుల ధరలు 300 శాతం పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నా రన్నారు. కేంద్ర ప్రభుత్వం 2011 నుంచి వికలాంగులకు రూ.300 పెన్షన్ మాత్రమే ఇస్తున్నదని.. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్‌ను రూ.5000కు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 2016 ఆర్‌పీడీ చట్టానికి కమిషనర్‌ను నియమించలేదన్నారు. ఎంపీ నిధుల్లో వికలాంగులకు కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదన్నారు. రైల్వేలో రాయితీ పాసులు రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్నదన్నారు. అక్టోబర్ 25-27తేదీల్లో సంఘం రాష్ట్ర 4వ మహాసభలు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలోని 33జిల్లాల నుండి 450మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారన్నారు.

అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. మాణిక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్‌ను రూ.6000కు పెంచాలని కోరారు. పెన్షన్ రాకపోవడం వలన ఆసరా లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పెన్షన్ పెంచకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సదరం స్లాట్ సంఖ్య 200 లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో జిల్లా నాయకులు కె. నర్సిములు,జయలక్ష్మి, ఇస్మాయిల్, పోచయ్య, సుభాష్,ప్రకాష్ రావు, రాంచంద్రర్, కుమ్మరి నర్సింహా, అశ్వక్, రాజు కుమార్, బాలయ్య, లలిత, శోభా, కృపవరం, మనోజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు జీ.వో 25ను సవరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధ్యాయుల సర్దుబాటు జీ.వో 25 అసంబద్దంగా, అశాస్త్రీయంగా ఉన్నదని వెంటనే ఈ జీ.వోను సవరించాలని.. సర్దుబాటు ప్రక్రియకు ఇచ్చిన ప్రొసీడింగ్ 12, 67 ను ఉపసంహరించుకోవాలని, బదిలీ చేయబడి విడుదల కాకుండా ఉన్న ఎస్జిటి ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద శనివారం నిరసన నిర్వహించారు. ఈ నిరసనలో భాగంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు వై. అశోక్ కుమార్, వై.జ్ఞాన మంజరి, జిల్లా నాయకులు బి. సాంబులు, అనుముల రామచందర్, కే. అశోక్ మాట్లాడుతూ.. పేద పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని.. అన్ని పాఠశాలలకు సరిపడినంత ఉపాధ్యాయులను, ఇతర సౌకర్యాలను కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం.. హామీలను విస్మరించిందన్నారు. 60 మంది పిల్లలు ఉన్న ప్రాథమిక పాఠశాలకు కేవలం ఇద్దరు టీచర్లను ఇవ్వడం అసంబద్ధమని, ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి వెంటనే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ఆపివేయాలన్నారు. బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని 1: 20 రేషియో ప్రకారం ఉపాధ్యాయుల కేటాయింపు జరగాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంకి తెలుగు మీడియంకి వేరువేరుగా ఉపాధ్యాయులను కేటాయించాలని ఇప్పటికే బదిలీ ప్రక్రియలో అవంతరాల సర్దుబాటు కోసం పెట్టుకున్న అప్పీల్స్ ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పి. శ్రీనివాసరావు, లక్ష్మయ్య యాదవ్, బి. సాయి తేజ, విజయ భాస్కర్, సంయుద్దీన్, జగన్నాథం,అనురాధ, గోపాల్, చందర్ రాథోడ్, వెంకయ్య, విజయ్ కుమార్, సిద్దేశ్వర్, కమలాకర్ రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పేటీఎం పేరుతో డబ్బులు స్వాహా..

పట్టుకుని పోలీసులకు అప్పగించిన స్థానికులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



పేటీఎం వెరిఫికేషన్ పేరు చెప్పి ఓ వ్యక్తి నుంచి రూ.16వేల పైచిలుకు డబ్బులను స్వాహా చేసిన వ్యక్తిని.. స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పజెప్పారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బొల్లారం పారిశ్రామికవాడలోని కూరగాయల మార్కెట్‌లో వ్యాపారం చేస్తున్న సుదాం చంద్రదాస్ తన వ్యాపార అవసరాల నిమిత్తం పేటిఎంలో లోన్ తీసుకున్నాడు. అయితే భార్గవ్ అనే యువకుడు పేటిఎం వెరిఫికేషన్ కోసం ఈనెల 26న సాయంత్రం నాలుగు గంటలకు సుదాం చంద్రదాస్ దుకాణానికి వచ్చాడు. వెరిఫికేషన్ కోసం అంటూ ఒక రూపాయిని దుకాణదారుడు పేటిఎం నుంచి బదిలీ చేశాడు. కాగా 4.21 గంటలకు నిమిషానికి రూ.16,961 అకౌంట్ నుంచి కట్ అయ్యాయి. దాంతో బాధితుడు పేటిఎం వారికి పిర్యాదు చేశారు. ఈ క్రమంలో పేటిఎం టీం లీడర్ శ్రీకాంత్, భార్గవ్, మరో వ్యక్తి లక్ష్మణ్‌తో కలిసి శనివారం మార్కెట్‌కు రాగా.. స్థానిక కూరగాయల వ్యాపారులు వారిపై దాడికి యత్నించగా భార్గవ్ అనే వ్యక్తి తానే డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసినట్టు ఒప్పుకున్నాడు. దాంతో వారిని పోలీసులకు అప్పగించారు.

జిల్లాలో కల్తీ కల్లును అరికట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్రకి వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో కల్తీ కల్లును అరికట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, ఎక్సైజ్ సీఐ దుబ్బాక శంకర్‌కి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం జయరాజ్ మాట్లాడుతూ.. కల్లుగీత కార్మిక కుటుంబాలకు కాంట్రాక్టర్ల నుంచి రక్షణ కల్పించి.. కాపాడాలని కోరారు. కల్లుగీత కార్మికుల దగ్గర ఉన్న లైసెన్సును కాంట్రాక్టర్లు బలవంతంగా తీసుకుని వ్యాపారం చేస్తున్నరని మండిపడ్డారు. లైసెన్సు ఇవ్వని వారిపై అక్రమంగా కేసులు కూడా పెడుతున్నారని ఆరోపించారు. అలాంటి కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ప్రభుత్వం మారినా గీత కార్మికులపై కాంట్రాక్టర్ల వేధింపులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీకల్లు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారన్నారు. అదే విధంగా గ్రామాల్లో రోజురోజుకూ బెల్టుషాపులు పెరిగిపోతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంట్రాక్టర్లు అక్రమంగా తయారు చేస్తున్న కల్తీ కల్లును అరికట్టి, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నర్సిం లు, కొండాపూర్ మండల కార్యదర్శి రాజయ్య,నాయకులు అశోక్,బాబూరావు,రమేష్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



అక్టోబర్ 19,20 తేదీల్లో జహీరాబాద్‌లో జరగనున్న సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం చైర్మెన్ బి.రాంచందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక శ్రామిక్ భవన్లో ఆహ్వాన సంఘం కమిటీ నాయకుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలపై సీపీఐ(ఎం) పోరాటాలు చేస్తూనే ఉన్నదన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర నాయకులతోపాటు జిల్లా నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. కాబట్టి ప్రతీ కార్యకర్త భారీ సమీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మహిపాల్, కోశాధికారి సిహెచ్ నరసయ్య, కౌడి నర్సింలు, బుర్దిపాడు నరసింహులు, నరేష్, దశరత్, తుల్జరం, మనోహర్,సలీమ్, బక్కన తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ

నవతెలంగాణ-జహీరాబాద్



ఆచార్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వచ్చేనెల 2వ తారీఖు వరకు కొనసాగనున్న ఈ సేవల్లో భాగంగా శనివారం స్థానికంగా గల పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని ఎన్ఎస్ఎస్ వాలెంటర్స్ సందర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. గాంధీజీని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలన్నారు. తదనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ పోటీలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలెంటర్లకు మెమొంటోస్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి శ్రీనివాస్ రెడ్డి, కె.నందు గౌడ్, బి.దత్తు, నికిత ఎన్ఎస్ఎస్ వాలెంటర్లు పాల్గొన్నారు.

చెరకు సాగులో మెలుకువల కోసం మధ్యప్రదేశ్‌కు స్థానిక రైతులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

రాహికోడ్ మండలంలోని మాటూరు శివారులో కొత్తగా ప్రారంభంకానున్న గోదావరి గంగా ఆగ్రో ప్రోడక్ట్ ప్రయివేటు లిమిటెడ్ షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో 50 మంది చెరకు రైతులు మధ్యప్రదేశ్‌కు వెళ్లారు. బేతుల్ జిల్లాలోని హనుమంతు షుగర్, శ్రీజ షుగర్ ఇథనల్ ఫ్యాక్టరీలను మరియు అక్కడ సాగు చేస్తున్న చెరకు తోటలను ఆరు రోజుల పాట వారు పరిశీలించనున్నారు. సాగులో కొత్త విషయాలు, మెలకువలు నేర్చుకోవడంతో పాటు.. హార్వెస్టింగ్ యంత్ర పరికరాలు వాడకాన్ని క్షేత్రస్థాయిలో చూడను న్నారు. వెళ్లిన వారిలో న్యాల్‌కల్, ఝరాసంఘం, కోహీర్ మండలాలకు చెందిన రైతులు ఉన్నారు.

అలీనగర్‌లో విద్యార్థుల స్వచ్ఛతా హి సేవ



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని అలీనగర్ తెలంగాణ కాలనీలో బాచుపల్లి మమత అకాడమీ మెడికల్ సైన్స్ కాలేజ్ రెండో సంవత్సరం వైద్య విద్యార్థులు శనివారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా వీధులను, పరిసరాలను శుభ్రం చేసి.. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ ఎండి డాక్టర్ పువ్వాడ నయన్ రాజు ఆదేశాలతో నిర్వహించినట్టు ఆ అకాడమీ ప్రతినిధులు తెలిపారు. దాదాపు 150 మంది విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు.

నిజాం సాగర్ ప్రాజెక్టును సందర్శించిన ఎంపీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ ప్రాజెక్టును జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రపంచంలోనే మొట్టమొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు నిజాంసాగర్ పూర్తిగా నిండడం సంతోషకరమన్నారు. నిజాంసాగర్ ఆయకట్టు రైతులకు రెండు పంటలకు సరిపోయేంత వరకు అందుతుందని సంతోషం వ్యక్తం చేశారు. రైతులు రెండో పంటకు సిద్ధం కావాలని, రైతుల కోరిక మేరకు ఎప్పుడు నీళ్లు అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

మండల పరిధిలోని జూకల్ గ్రామ శివారులో గల మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల, వసతి గృహాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? సౌకర్యాలు ఉన్నాయా? అని విద్యార్థులను అడిగారు. తాగునీటి వాటర్ ప్లాంట్ పాడైందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వాటిని బాగు చేయిస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది బృందం మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్, రమేష్ చౌహాన్, వివేకానంద, రామకృష్ణ, రాజేష్,సయ్యద్ కౌన్సిలర్లు,శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

అక్రిడేషన్ కార్డులు మూడు నెలలపాటు పొడిగింపు

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు మరో మూడు నెలలు పొడిగించినట్టు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 అక్టోబర్ 01 నుండి 2024 డిసెంబర్ 31 వరకు ఈ పొడిగింపు అమల్లో ఉంటుందన్నారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు తమ కార్డులను పునరుద్ధరించుకోవడానికి జిల్లా పౌరసంబంధాల అధికారి (డిపిఆర్ఓ) కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.ఈ ప్రక్రియ ఈనెల 30 నుంచి ప్రారంభమవుతుందని, జర్నలిస్టులు, సమయానికి సంబంధిత కార్యాలయాన్ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

ప్రజల సమస్యలు పరిష్కరించిన వారే ప్రజాసేవకుడు



నవతెలంగాణ-జహీరాబాద్

నిరంతరం ప్రజల పక్షాన ఉండి.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వారే ప్రజా నాయకులుగా పేరుతెచ్చుకుంటారని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. ప్రజా నాయకుడు, అల్లీపూర్ మాజీ ఎంపీటీసీ రాజేందర్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ ఏ.చంద్రశేఖర్.. రాజేందర్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రశేఖర్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు షాకీర్, ఖాజాబియా తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన హెూంగార్డును పరామర్శించిన నిర్మల రెడ్డి



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మల్కాపూర్ ఎఫ్‌టిఏల్‌లో అక్రమంగా కట్టిన భవనాన్ని కులుస్తున్న సమయంలో తలకు కాంక్రీట్ ముక్క తగిలి హెూం గార్డ్ గోపాల్ తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రాష్ట్ర పరిశ్రమల మౌలిక అభివృద్ధి సంస్థ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి శనివారం రోజున ఆసు పత్రికి వెళ్లి గోపాల్‌ను పరామర్శించింది. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సమాచార హక్కు చట్టం-2005 సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం యాక్టివిటీస్టు, నారాయణఖేడ్ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్ అన్నారు. నారాయణఖేడ్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. సమా చార హక్కు చట్టం-2005 ప్రకారం ప్రజలు సమాచారం కోసం అప్పీలు చేసు కోవడానికి సూచించే బోర్డులు కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని ఉన్న ప్పటికీ.. అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. నిబంధనల ప్రకారం సమా చారం కోరే అధికారి హెూదా, పేరు సూచించే బోర్డులు కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నా.. అధికారులు పట్టించుకోకుండా సమాచార హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్నారన్నారు. ఇప్పటికైనా సూచిక బోర్డులు ఏర్పాటు చేయ వాలన న్నారు.కార్యక్రమంలో పండరి యాదవ్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా మొబైల్ టాయిలెట్ వ్యాన్



నవతెలంగాణ-జోగిపేట

అందోల్-జోగిపేట మున్సిపాల్టీకి సంబంధించిన మొబైల్ టాయిలెట్ వ్యాన్ నిరుపయోగంగా ఉన్నది. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా గత 2,3 ఏండ్ల క్రితం అందోల్ జోగిపేట మున్సిపాల్టీకి మొబైల్ టాయిలెట్ వ్యాన్ వచ్చింది. నూతనంగా వచ్చినా.. ప్రార ంభానికి నోచుకోకుండానే నిరుపయోగంగా స్థానిక హై స్కూల్ గ్రౌండ్ లో పార్క్ చేసి ఉన్నది. పాలకులు గానీ, అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. దాంతో అది శిథిలావస్థకు చేరుకుంటున్నది. లక్షలు వెచ్చించి తీసుకువచ్చిన మొబైల్ వ్యాన ్ను ఉపయోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ పట్టణవాసులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో నేటి(ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ తెలిపారు. పట్టణానికి విద్యుత్ సరఫరా చేసే 11 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా అంతరాయం కలుగుతున్నది.. ప్రజలు గమనించి సహకరించాల న్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

గ్రామాల్లోని వీధుల్లో, కాలనీల్లో స్వచ్ఛత హి సేవ పనులను చేపట్టి పరిసరాలు పరిశుభ్రతకే ప్రాధాన్యత నివ్వాలని ఇన్చార్జి ఎంపీడీవో రామలి ంగం, ఎంపీఓ నజీర్ అన్నారు. మండ లంలోని నాగులపల్లి, గొర్రెకల్ గ్రామాల్లో చేపడుతున్న స్వచ్ఛత హి సేవ పనులను శనివారం వారు పరిశీలించారు. పనుల గురించి కార్యదర్శులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. రహదారుల వెంట పెంటకుప్పలు, మలవిసర్జనలు చేయ కుండా చర్యలు చేపట్టాలన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడవేయ కుండా పంచాయతీ కార్మికులతో ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలన్నారు.

సెయింట్ ఆంథోనీస్‌లో ఎస్ఎల్‌సీ కార్యక్రమం



నవతెలంగాణ-సంగారెడ్డి

పట్టణంలోని శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్(ఎస్ఎల్‌సీ) కార్యక్రమం శనివారం నిర్వహించారుకిందులో ప్రీ - ప్రైమరీ విద్యార్థులు నర్సరీ, యూకేజీ, యస్ కేజీ విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.కరుణాకర్ రెడ్డి , డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.అరుణా రెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను పోస్టర్ల, చిత్రపటాల ద్వారా, రాతపూర్వకంగా ఇతరులకు తెలియజేయడమే ఈ స్టూడెంట్ లిడ్ కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేడం కాంతవల్లి, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మొర్గిలో ఘనంగా వెల్కమ్, వీడ్కోలు పార్టీలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నాగలిగిద్ద మండల ంలోని మొర్గి గ్రామంలో గల మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్‌లో వెల్కమ్, వీడ్కోలు పార్టీలను శనివారం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు జంబల సంతోష్ పాల్గొని మాట్లాడు తూ.. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మహిళల, బాలికల భద్రతకు 'భరోసా' పెద్దపీట

- భరోసా 4వ వార్షికోత్సవంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు



నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళల, బాలికల భద్రతకు 'భరోసా' పెద్దపీట వేస్తున్నదని జిల్లా అదనపు ఎస్పీ ఏ.సంజీవరావు అన్నారు. సంగారెడ్డి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమై.. గత నాలు గండ్లు విజయవంతంగా సేవలందించి, జిల్లా ప్రజల మన్న నలు పొందిన భరోసా సెంటర్ 4వ వార్షికోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మహి ళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచు కొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు కింద అందిం చాలన్న సంకల్పంతో.. రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా సంగారెడ్డి జిల్లాలో భరోసా కేంద్రాన్ని 28.09.2020, నాడు ప్రారంభించినట్టు చెప్పారు. భరోసా సెంటర్‌లో శిక్షణ పొందిన సిబ్బంది.. భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతున్నారన్నారు. నిష్ణాతులైన కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇస్తున్నారన్నారు. పోక్సో మరియు లైంగికదాడి కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవల ను కొనియాడారు. జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖీ సెంటర్ తదితర డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఇప్పటివరకు నమోదైన 526 పోక్సో మరియు లైంగికదాడి కేసుల్లో మెడికల్, లీగల్ సేవలను అందిం చడంతో పాటు బాధితులకు రూ:1,10,25,000/- కాంపె న్సేషన్ ఇప్పించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ ద్వారా పోక్సో మరియు మహిళల పై లైంగికదాడి కేసులను నియం త్రించడానికి స్కూల్, కళాశాలలలో తరుచూ అవగాహన (ప్రివెంటేషన్ ఆఫ్ చైల్డ్ సెక్సెల్ అబ్యూజ్) కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రా రంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని, అభినందించా రు.కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమీల, ఎస్ఐపూలబాయ్, భరోసాసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో అక్టోబర్ 10న సద్దుల బతుకమ్మ

- 12న దసరా పండుగ
- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- పట్టణ పెద్దల సమావేశంలో నిర్ణయం



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను అక్టోబర్ 10న, దసరా పండుగను అక్టోబర్ 12న నిర్వహించుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి ఆలయంలో పండుగ తేదీలపై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సద్దుల బతు కమ్మను అక్టోబర్ 10న పటాన్‌చెరు పట్టణంలోని సాక చెరువు కట్టపై నిర్వహించుకోవాలని తెలిపారు. దసరా పండ ుగను అక్టోబర్ 12వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో రావణాసురుడి దహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ప్రకాష్ రావు, ప్రతాప్ గౌడ్, పట్టణ పెద్దలు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో సత్తా చాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన జిల్లాస్థాయి యువజన ఉత్సవ పోటీల్లో పటాన్ చెరు పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ మేరకు శనివారం కళా శాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాసరచన, వక్తృత్వ, ఫోటోగ్రఫీ, చిత్రలేఖనం పోటీల్లో మొదటి, ద్వితీయ బహుమతులు, పద్య రచన పోటీలో ద్వితీయ బహుమతిని తమ కళాశాల విద్యార్థులు గెలుచుకున్నారన్నారు. ప్రతిభ చాటిన మేఘన, నిఖిల్, సంతోష, కిషోరి, చరణ్ సుధాకర్ తదితర విద్యార్థు లను ప్రిన్సిపల్, అధ్యాపకులు ప్రశంసించారు. జిల్లాస్థాం యిలో ప్రతిభ చూపిన ఈ విద్యార్థులు వచ్చేనెలలో హైదరా బాదులో జరిగే రాష్ట్రస్థాయి యువజన పోటీలకు ఎంపికైనట్టు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఖాసిం బేగ్ ప్రకటించారని గుర్తు చేశారు. విద్యార్థులను ప్రోత్సహించి, వారి ప్రగతికి కృషి చేస్తున్న ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఆకుల వెంకటేశం, కరుణ కుమారిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ, ఐపీఎస్సీ కోఆర్డినేటర్ పూనమ్ కుమారి, డాక్టర్ యోగి బాబు, డాక్టర్ సుజాత, డాక్టర్ మంజుశ్రీ, సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, మల్లిక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హృదయ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని పనేషియా మెరీడియన్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ హృదయ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. బీరంగూడ కమాన్ నుంచి కృష్ణారెడ్డిపేట విశాల్ మార్ట్ వరకు డాక్టర్లు సిబ్బంది ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సురేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సైలకర్ రెడ్డి, చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగ చైతన్య, చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ అరవింద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ప్రతాప్‌రెడ్డి ప్రజల మనిషి



నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వస్తాపూర్ మాజీ సర్పంచ్ జీ.ప్రతాప్ రెడ్డి ప్రజల మనిషి అని సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్‌రెడ్డి, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్‌లు అన్నారు. ప్రతాప్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా గ్రామంలోని ఎస్వీ కళ్యాణ మండపంలో వారి కుటుంబ సభ్యులు శనివారం ఏర్పాటు చేసిన వర్ధంతి సభకు వారు పాల్గొని మాట్లాడారు. నాడు ప్రతాప్‌రెడ్డి సర్పంచ్‌గా, ఎంపీటీసీగా గ్రామానికి, జహీరా బాద్ మండలానికి ఎన్నో సేవలు అందించారన్నారు అందువ ల్లే వారి కుటుంబం ఈరోజు రాజకీయంగా రాణిం చగలుగుతున్నదన్నారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వారి తనయుడు శుక్లవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మంకాల్ సుభాష్, రామకృష్ణారెడ్డి, అశోక రెడ్డి, సురేందర్ రెడ్డి, మూతిరామ్ రాములు నేత యూనుస్, శ్రీకాంత్ రెడ్డి, న్యాయవాది జుబేర్ ఇస్మాయిల్, శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చనిపోతూ మరికొందరికి పునర్జన్మనివ్వడం గొప్ప విషయం

- హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు శ్రీధర్
- అవయవదానం చేసిన మహిళ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-పటాన్‌చెరు

తాను చనిపోతూ అవయవ దానం ద్వారా మరికొందరికి పునర్జన్మనివ్వడం గొప్ప విషయమ నిహ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ అన్నారు. మండలంలోని ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీకి చెందిన కుమ్మరి అనిత గతనెల 19న డ్యూటీ కోసమని బయలుదేరి ప్రమాదానికి గురై బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందిన విషయం విధితమే. అయితే మృతు రాలు కుటుంబాన్ని ఆయన శనివారం పరామర్శించి.. రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాను చనిపోతు మరో 8 మందికి అవయవ దానం చేసి వారికి పునర్జన్మను ప్రసాదిం చిందన్నార. వారు నిరుపేదలైనప్పటికి గొప్ప మనస్సు చాటు కున్నారని.. దాతలు ముందుకొచ్చి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవయవదానాల విషయంలో ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తే ఆపదలో ఉన్నవారిని కాపా డుకోవచ్చన్నార. డ్యూటి కోసం బయలుదేరి మృతి చెందడం వల్ల కంపెనీ తరఫున పరిహారం అందించేవిధంగా కృషిచే యాలని జిల్లా లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపా రు. ఈ కార్యక్రమంలో దప్పు అరవింద్, కాంటా రాములు, శ్రీకాంత్, అనిల్, శ్రీనివాస్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

అసమానతలపై పోరాటమే జాషువాకు ఇచ్చే ఘన నివాళి



16

నవతెలంగాణ-సంగారెడ్డి

అసమానతలపై పోరాటమే కవి జాషువాకు మనమిచ్చే ఘన నివాళి అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయంలో సామాజిక విప్లవ కవి గుర్రం జాషువా 129వ జయంతిని శనివారం ఘనంగా నిర్వ హించారు. ముందుగా జాషువా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాణిక్ మాట్లాడుతూ.. పేదరికం, అంటరానితనం తన జీవితంలో అనేక పాఠాలు నేర్పించాయని.. ఆ రెండింటిని ఏకకాలంలో రూపుమాపడం ద్వారా దేశంలో సామాజిక అంతరాలను తొలగించాలని భావించిన సామాజిక విప్లవ కవి గుర్రం జాషువా అని కొనియాడారు. ఆయన రాసిన 'గబ్బిలం' లండన్ మ్యూజియంలో ఉంచారని గుర్తు చేశారు. రాచరికపు వ్యవస్థ మత ఉన్మాద పద్ధతులు కుల అసమానతలు వంటి దురాచారాలపై ఆయన తన కవిత్వం ద్వారా ప్రతిఘటించాడని గుర్తు చేశారు. సమాజంలోని వైవి ధ్యాలను, అంతరాలను అద్దంలో చూపిన సామాజిక విప్లవ కవి జాషువా అని అన్నారు. కుల మత వైశ్యాలకు వ్యతి ఒకంగా సామాజిక సమానత్వం కోసం జాషువా స్ఫూర్తితో కృషి చేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేవీపీ ఎస్ జిల్లా కార్యదర్శి ఈ.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శివ కుమార్, నాయకులు మధు, బాలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు, సీఐటీయూ నాయ కులు బాబురావు, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకత్వం పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్ఎఫ్ఐ నాయకత్వం పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. ప్రజా పాలన అంటే ప్రశ్నించిన విద్యార్థులపై కేసులు పెట్టడమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంద్ర పార్క్ వద్ద ఆందోళన చేసిన ఎస్ఎఫ్ఐ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐబి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు మూడేండ్లుగా రూ.8000 కోట్లకు పైగా స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు పెండింగ్ బకాయిలపైన మాట్లాడ లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలు భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని.. నూతన భవనాలు నిర్మించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటింగ్ చార్జీలను పెంచాలన్నారు. విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న దాదాపు 45 మంది నాయకత్వం పైన ప్రభుత్వం కేసులు పెట్టిందని.. వాటిని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలో చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు. అర్జున్, కిరణ్, వంశి, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం









నవతెలంగాణ-సంగారెడ్డి

సంయుక్త కిసాన్ మోర్చా, ఎస్‌కెఎం ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో విప్లవ వీరుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను శనివా రం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు మాట్లాడు తూ.. కార్పొరేట్ వ్యవసా యానికి వ్యతిరేకంగా.. వలస పాలకులను ఎదిరించి దేశ స్వాతంత్రం కోసం జీవితాన్ని అర్పించిన భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడుడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక వ్యవసాయ వ్యతిరేక విధానాల్ని అవలంబి స్తున్నదన్నారు. వ్యవసాయ పరిశోధనలన్నింటిని కార్పొరేట్ సంస్థలకు కేటాయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ వ్యతిరేక విధానాల్ని మానుకోవాలన్నారు. లేని యెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నర్సింలు, వివిధ సంఘాల నాయకులు అశోక్, రమేష్, బాబురావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు. ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. చిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలకులపై వీరోచిత పోరాటం చేసిన భగత్ సింగ్ జీవిత చరిత్రను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. చుట్టూ జరుగుతున్న సామాజిక, వివక్ష, పేద ప్రజలకు జరుగుతున్నా అన్యాయంపై అధికారంలో జరుగున్న అవినీతి అక్రమలపై భత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి మహేశ్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు సాయి వరాల, మల్లేశం,సాంబ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి తాజా మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీజేపీ ఓబీసీ జిల్లా చెన్నంశెట్టి ఉదయ్ కుమార్‌లు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం 23 ఏండ్లకే ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, తాజా మాజీ వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి, అమ్మగారి సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వం బాలుర కళాశాల వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ డీవైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మహిపాల్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన పోరాట వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తిని ఈ తరం విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయ్, చంద్రశేఖర్, డీవైఎఫ్ఐ నాయకులు ప్రవీణ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు మహాలక్ష్మి ధృవపత్రాల పంపిణీ



మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

నవతెలంగాణ-తూప్రాన్ : మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలనలో అభయహస్తం, మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ధృవపత్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యతగా ప్రజాపాలనలో 168 మహిళలకు మహాలక్ష్మి అభయ హస్తం ధృవపత్రాలను అందించామన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్ ను అందించాలని లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. సబ్సిడీ వ్యత్యాసం మొత్తం డిబిటి ఆధారిత ఆన్లైన్ బదిలీ ద్వారా మీ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయబడుతుందన్నారు. ఏదైనా సమస్య వస్తే 1967 లేదా 18004250033 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లు జిన్నా భగవాన్ రెడ్డి, మామిడి వెంకటేశ్, రవీంద్ర గుప్తా, రఘుపతి, కాంగ్రెస్ యూత్ పట్టణ అధ్యక్షులు నాగరాజు గౌడ్, నాయకులు గుర్రం రాములు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని బాలుడు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రం వడియారం రైల్వే స్టేషన్లో గుర్తు తెలియని రెండు సంవత్సరాల బాలుడిని తల్లిదండ్రులు వదిలి వెళ్లిపోయినట్లు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 26 న గురువారం రోజు ఉదయం 11 గంటలకు వడియారం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం యందు రెండు సంవత్సరాల బాలుడు ఒంటరిగా ఉన్నాడని సమాచారం రావడంతో రైల్వే స్టేషన్‌కు వెళ్ళినట్టు తెలిపారు. గుర్తుతెలియని రెండు సంవత్సరాల బాలుడి ఆచూకీ కొరకు గురువారం నుంచి శనివారం వరకు వేచి చూసినా అతనికి సంబంధించిన వ్యక్తులు ఎవరు రాలేదు, రైల్వే స్టేషన్ ప్లాట్ఫారంపై ఒంటరిగా ఉన్న బాలుడిని మెదక్ జిల్లా కేంద్రంలోని చైల్డ్ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సమక్షానికి అప్ప చెప్పినట్లు తెలిపారు. గుర్తుతెలియని బాలుడి ఆచూకీ తెలిసినచో చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి ఫోన్ నంబర్‌కు 8712657936 తెలియజేయాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- ఎస్సీ, ఎస్టీ పెండిగ్ కేసులు సమస్యలు పరిష్కరించాలి
- గౌతోజిగూడ లో సహపంక్తి భోజనం ఏర్పాట్లు చేయాలి
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధన ప్రకారం సకాలంలో అందించాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భూమి, అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, శంకర్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలని, ప్రతి నెలలో పౌర హక్కుల దినోత్సవం జరుపాలన్నారు. మెదక్ పట్టణంలో ఎస్సీ, ఎస్టీ దుకాణ సముదాయాలపై దృష్టి సారించి బినామీ పేరు మీద నడిచే దుకాణాలను వెంటనే రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. మెదక్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి పున:ప్రతిష్ఠించాలన్నారు. అంబేద్కర్ విగ్రహాలపై దాడులను సహించేది లేదన్నారు. గౌతోజీగూడలో జరిగిన సంఘటనలో నిందితులను అరెస్టు చేయాలని, అక్కడ సహపంక్తి భోజనం ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగ తరపున విశేష కృషి చేస్తున్నట్లు సివిల్ రైట్స్‌డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి తద్వారా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో ప్రజల నుంచి వినతులు



స్వీకరించారు. దళిత సంఘాల సభ్యులు పలు అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అన్ని సమస్యలను వారంలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదికారులు, ఆర్డీవోలు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు,పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో భగత్ సింగ్ జయంతి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ భగత్ సింగ్ పోరాట పటిమను కొనియాడారు. ఆయన స్వాతంత్ర్య పోరాట శైలి నేటి యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రఘుపతి, తపస్ ఎస్‌టియు మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, గర్దాస్ మనోహర్ రావు, తపస్ జిల్లా కార్యదర్శి సుమతి , సురేందర్, రమాదేవి, రమ,సరస్వతి,శ్రీవాణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా కంది శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా మెదక్ జిల్లా సీనియర్ జర్నలిస్టు కంది శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే (ఐ జే యూ) యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ ఆలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణలు నియామక పత్రం అందజేశారు. కంది శ్రీనివాస్ రెడ్డి జిల్లాలో వివిధ దినపత్రికలలో పని చేశారు. ప్రస్తుతం పైనీర్ దినపత్రిక జిల్లా ప్రతినిధిగా, సిద్దిపేట టైమ్స్ డిజిటల్ దిన పత్రిక డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. గతంలో ఉమ్మడి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా, జాతీయ కౌన్సిల్ సభ్యునిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పని చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం, ఉమ్మడి జిల్లా కో కన్వీనర్‌గా, మెదక్ పొలిటికల్ జేఏసీ కో కన్వీనర్‌గా పనిచేశారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, సహకరించిన జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా నియమించి నందుకు తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. గ్రామీణ విలేకరుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

డ్వాక్రా మహిళలకు శుభ్రతపై అవగాహన



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో శనివారం స్థానిక ఎంపిడిఓ ఆనంద్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగం డ్వాక్రా గ్రూపు మహిళలు రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ, పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, ఐకేపీ ఏపీఎం అశోక్, సీసీ శంకర్, సుల్తానా డ్వాక్రా గ్రూపు మహిళలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పౌర హక్కుల దినోత్సవం, ఎస్సి, ఎస్టీ చట్టాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు మంగా, సునీత, సునీత, లక్ష్మి నరసమ్మ డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

బాలికల పాఠశాలలో శ్రమదానం.



నవతెలంగాణ-చిన్న శంకంపేట

స్వచ్ఛతాహి సేవలో భాగంగా ఎంపీడీవో దామోదర్ చొరవతో శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ గీత ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. ఈజీఎస్ సిబ్బందితో పాటు పలువురు పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ప్రిన్సిపల్ గీత, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓకు యుటిఎఫ్ సన్మానం



నవతెలంగాణ-చిలిపిచేడ్

నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ విఠల్‌కు టీఎస్ యుటిఎఫ్ మండల సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న సమస్యలను ఎంఈవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ కుమార్, కార్యదర్శులు పద్మజ, గంగాధర్, నాగుల్ మీరా, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి మోహన్, ఉపాధ్యక్షులు ఆదినారాయణ, కౌడిపల్లి మండల అధ్యక్షులు శేషగిరి, నాయకులు అనిత, బాల్ సింగ్, యాదా గౌడ్, డేవిడ్ రాజ్, మహేష్, సుధారాణి, నజీర్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్, రాంపూర్ మీదుగా గతంలో కామారెడ్డి జిల్లా ఆర్టీసీ డిపో బస్సు సిద్ధిపేట నుంచి కొమురవెల్లికి వెళ్ళేది గత కొద్ది రోజులుగా రోడ్డు బాగోలేనందున బస్సును నిలిపి వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బస్సు సౌకర్యార్థం మాజీ గ్రామ సర్పంచ్ జెల్లా రజిత లక్ష్మణ్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు తెలియజేశారు. దీంతో చరవాణి ద్వారా కామారెడ్డి ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ ఇందిరతో ఎమ్మెల్యే మాట్లాడడంతో బస్సును పున:ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. బస్సు సౌకర్యం కోసం సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, హనుమంతరావులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశాల రాములు, తిరుపతి గౌడ్, భూమా గౌడ్, నవనీత్,తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ పుస్తకాల వితరణ



నవ తెలంగాణ-మెదక్ టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి కరీంనగర్ బి.యన్ రావు హెల్త్ ఫౌండేషన్ వారు పోటీ పరీక్షల నిమిత్తం ఉచితంగా పుస్తకాలను అందించారు. తెలంగాణ చరిత్ర, భౌగోళిక అంశాలకు సంబంధించిన, జనరల్ నాలెడ్జికి సంబంధించిన పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్, లైబ్రరీ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్‌కు అందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పుస్తకాలను గ్రంథాలయానికి అందిస్తున్నామని తెలిపారు. ఫౌండేషన్ తరపున చేపట్టిన సామాజిక కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.10 వేల విలువ చేసే పుస్తకాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అశాస్త్రీయమైన జీ.వో.25ను సవరించాలి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

అశాస్త్రీయమైన సర్దుబాటు జి.ఓ. 25ను సవరించాలని, సర్దుబాటుకు ముందే బదిలీ అయిన యస్. జి. టి. లను రిలీవ్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ నాయకులు శ్రీనివాసరావు, పద్మారావు, రవీందర్ రెడ్డిలు మాట్లాడుతూ అశాస్త్రీయమైన సర్దుబాటు జి.ఓ. 25ను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు ఉండాలని, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20 గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మీడియం వారీగా లెక్కించాలని, అదనపు ఉపాధ్యాయులను 1:30 నిష్పత్తిలో లెక్కించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు సంగయ్య, యాదగిరి, భీమ్లా నాయక్, హిరాలాల్, సీతల్ సింగ్, షాకిర్ అలీ, ప్రేమ్ కుమార్, శీతల్ సింగ్, నాగరాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - నిజాం పేట

అశాసీస్త్రీయమైన జీవో నెంబర్ 25ని సవరించాలని జాక్టో చైర్మెన్ రాజగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నందిగామ, కల్వకుంట్ల, నార్లపూర్, చల్మెడ, నిజాంపేట్, నస్కల్ పాఠశాలల్లో ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. అనంతరం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జీవో నెంబర్ 25 శాస్త్రీయంగా లేదన్నారు. తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేసి బోధిస్తే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుందన్నారు. ప్రతి మండలానికి పూర్తి స్థాయి ఎంఈఓ నియమించటాన్ని హర్షిస్తున్నామని, కాని సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓలుగా బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, జిల్లా నాయకులు నరేష్, సతీష్, మండలాల బాధ్యులు శ్రీకాంత్, నర్సిములు,ఎల్లం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



నవతెలంగాణ-కౌడిపల్లి

గురుకుల విద్యా జేఏసీ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు చాక్ డౌన్, పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులు విధులకు హాజరై తరగతి గది బోధన, కార్యాలయ పనులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు శాశ్వత భవనాలను సమకూర్చాలని, అన్ని గురుకులాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 010 పద్ధు ద్వారా ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులను సత్వరం విడుదల చేయాలని, అశాస్త్రీయమైన కొత్త టైం టేబుల్ ఉపసంహరించుకోవాలని వారు కోరారు. నైట్ స్టే, హాలిడే డ్యూటీలు చేసిన టీచర్లకు సిసిఎల్ లేదా వీక్ ఆఫ్ ప్రకటించాలన్నారు. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాఠశాల ప్రిన్సిపల్ ద్వారా గురుకులం సెక్రటరీకి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ ఫణికుమార్, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ భవాని, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటిలో ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్‌లే హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో గల ప్రతిభను వెలికి తీయడానికి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించామన్నారు. గెలుపొందిన విద్యార్థులకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున బహుమతులు ప్రధానం చేస్తామని తెలియజేశారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నందల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీల్లో పాల్గొనే విధంగా పాఠశాల వారు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ పోటీలు నిర్వహించిన కమిషనర్ ఖాజా మొహీనుద్దిన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్



వేణు, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారిని అభినందించారు. మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు అభినందిస్తూ మున్ముందు ఇంకా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ రహదారుల సంస్థ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యవర్గం, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కుల బహిష్కరణ జరగలేదు

బీసీ సంక్షేమ అధికారి

నవతెలంగాణ - నార్సింగి

భూ వివాదాన్ని కుల బహిష్కరణగా చెపుతున్నారని బీసీ సంక్షేమ అధికారి నాగరాజ్ గౌడ్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో రామాయంపేట సీఐ వెంకట రాజు గౌడ్, ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో నాగరాజుగౌడ్ మాట్లాడుతూ వల్లభాపూర్ గ్రామానికి చెందిన బత్తుల లింగయ్య తనకు కుల బహిష్కరణ చేశారని జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు వల్లభాపూర్ గ్రామాన్ని స్థానిక ఎస్ఐతో కలిసి పర్యటించి విచారణ చేశామని తెలిపారు. క్షేత్ర స్థాయి విచారణలో భాగంగా గ్రామస్తులు, యాదవ కులస్థులను సమావేశ పరిచి మాట్లాడానని తెలిపారు. విచారణలో బత్తుల లింగయ్యకు ఇతరులకు భూవివాదం ఉందని, గతంలో ఇతరులతో జరిగిన కొన్ని విషయాల వల్ల దానిని లింగయ్య



కుల బహిష్కరణగా పేర్కొనడం సరి కాదని చెప్పారు. స్థానిక ఎస్ఐ కూడా బత్తయ్యను భూ వివాదాన్ని కుల బహిష్కరణ అనడం మానుకోవాలని, వివాదాలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారన్నారు. ఇరు పక్షాల మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నించానని, దానికి వారు ఒప్పుకోలేదని, సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సంప్రదిస్తామని తెలిపారని వివరించారు. సమీకరించిన పూర్తి స్థాయి నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తానని తెలిపారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

డీపీఓ యాదయ్య

తెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీపీఓ యాదయ్య అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామ ప్రజల సమక్షంలో ఆయన చర్చలు జరిపారు. అలాగే రాబోయే పది రోజులలో డాక్టర్ వాటర్ ప్లాంట్ పునః ప్రారంభించడానికి కృషి చేస్తానని రాకేష్ తెలిపారు.. గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి సమస్యపై గ్రామ ప్రజల సూచన మేరకు ప్రతిరోజు గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తానని రాకేష్ హామీ ఇచ్చారు. అలాగే స్వచ్ఛతాహి సేవ- 2024 పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామం స్వచ్ఛతగా ఉండేలా చూడాలని గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, దుస్తులు పంపిన చేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, ఏపిఓ రియాజుద్దీన్, గ్రామ కార్యదర్శి రాకేష్ కుమార్, మిషన్ భగీరథ ఎయ్ సాయి కృష్ణ, వైద్య సిబ్బంది భూదేవి, అంగన్వాడీలా సూపెర్వైజర్ శైలజ,అంగన్వాడీ టీచర్స్ , ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ నేతలు రవి, నాయికోటి భాస్కర్, కమ్మరి సిద్ధయ్య, వివిధ పార్టీల ముఖ్య నేతలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శనివారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రాజిరెడ్డి, ఎస్సై శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ఎవరైనా కులాల పేరుతో దూషిస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయబడతాయన్నారు. గ్రామంలో అందరూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. మాల మహానాడు మండలాధ్యక్షుడు బండారి చంద్రయ్య మాట్లాడుతూ దళిత వాడలలో వీధిలైట్లు, మురికి కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మురికి నీరు రోడ్లపై ప్రవహించడంతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వెంటనే అధికారులు గ్రామంలోని దళిత వాడలను తిరుగుతూ పరిశీలించారు. అధికారులు స్పందించి వీధిలైట్లను వేయిస్తామని, నీటి సమస్య రాకుండా చూస్తామని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ గౌడ్‌చ పంచాయతీ కార్యదర్శి నర్సింలు, ఎంపిఓ ప్రవీణ్, కానిస్టేబుల్ సాయిబాబా, బండారి తిరుమలయ్య, బండారి యాదగిరి, గరుగులరాజయ్య, బాలరాజు బండారి చిన్న రాములు, దుబ్బరాజు, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ తుది జాబితా విడుదల



నవతెలంగాణ-చిన్న శంకరంపేట.

చివరి ఓటర్ జాబితా ఎంపీడీవో కార్యాలయ బోర్డులో ప్రదర్శించారు. ఎంపీడీవో దామోదర్ మండలంలోని ఆయా గ్రామాల ఓటర్ చివరి జాబితాను ప్రదర్శనలో పెట్టారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో చివరి ఓటర్ లిస్టులను ఉంచనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.


తాళం వేసిన ఇంట్లో చోరీ



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి శేరిపల్లి గ్రామానికి చెందిన తాళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఇంటికి తాళం వేసి బసవాపూర్ గ్రామానికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ నెల 26న రాత్రి ఇంటి పైకప్పు నుంచి ఇంట్లోకి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లో ఉన్న 8 మాసుల బంగారం బుట్ట కమ్మలతో పాటు గల్లా పెట్టెలో ఉన్న నగదు చోరీ చేశాడు. ఇంటికి తిరిగి చేరుకుని చోరీ జరిగిన విషయం తెలుసుకున్న ఇంటి యజమాని శనివారం మధ్యాహ్నం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసారు. ఇంటి పరిసరాలు పరిశీలించి, సీసీ కెమరాలో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా దొంగను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపారు.

నా మొక్క నా బాధ్యతపై సమీక్ష



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ మండలంలోని మండల సమైక్య కార్యాలయంలో మెదక్ డిఆర్‌డిఓ శ్రీనివాస్ నా మొక్క నా బాధ్యత అనే కార్యక్రమంపై ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్న నా మొక్క నా బాధ్యత అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మండలంలోని అన్ని మహిళా గ్రూపులలో కలిపి 4299 మహిళలు బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం రుక్మిణి, సీసీలు,మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


దుర్గామాతను దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



నవతెలంగాణ-పాపన్నపేట

మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు ఏడుపాయల దుర్గాభవాని మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో, పూలమాలవేసి ,శాలువాతో స్వాగతం పలికారు. మంజీరా నది పొంగి పార్లడంతో రాజగోపురం వద్దనే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ , లక్ష్మీనారాయణ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నారి మృతి బాధాకరం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో తీవ్ర జ్వరంతో అవస్థకు గురై బ్రెయిన్ డెడ్‌తో మరణించిన చిన్నారి తనుశ్రీ(7) తల్లిదండ్రులను శనివారం మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. చిన్న వయస్సులో అల్లారుముద్దుగా పెంచుకునే ఆడబిడ్డ తనుశ్రీ మరణం బాధాకరమని. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో దొంతరబోయిన మధు, సంగెపు నారాయణ, బొమ్మెన మల్లేశం, సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్ఈడి టీవీ బహుకరణ



నవతెలంగాణ-తూప్రాన్

మండలంలోని యావాపూర్ ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలకు తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ టీవీని బహుకరించారు. 1 వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించడానికి టీవీ ఎల్ఈడి స్క్రీన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, కోశాధికారి టీ.దుర్గా ప్రసాద్, కార్యదర్శి టీ.మధు సూధన్ ముఖ్యఅతిథిగా మండల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, మాజీ సర్పంచ్ శేరి నర్సింహారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు భానుచందర్ బ్రహ్మ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త విభజన పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో సేకరిస్తున్న తడి పొడి చెత్త పై కంపోస్ట్ షెడ్‌ల వద్ద శనివారం హుస్నాబాద్ లోని ప్రయివేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత అవగాహన కల్పించారు. ఆకుల రజిత మాట్లాడుతూ విద్యార్థులు చెత్త విభజనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త ప్రాసెసింగ్ అయ్యే విధానాలను వివరించారు. విద్యార్థులందరూ తమ యొక్క తల్లిదండ్రులకు ఇంటిలోనే తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ వాహనానికి అందించేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు, తడి చెత్తతో ఎరువు తయారు చేసుకొని మొక్కలకు వాడుకోవచ్చని సూచించారు. హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతలో విద్యార్థులందరి భాగస్వామ్యం ఉండాలని కోరారు. నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, కేరళ హై స్కూల్, సరస్వతి శిశు మందిర్, ఆల్ ఫోర్స్ హై స్కూల్ విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ నళినీ దేవి, స్కూలు ఉపాధ్యాయులు, మునిసిపల్ అధికారులు శంకర్, రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు ఎల్లయ్య, వెంకటేష్ ,సాంబ రాజు, శివకుమార్, జలంధర్, లోహిత్, వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నాం

కస్తూర్బాలో ఆర్‌బీఎస్‌కే వైద్య సేవలు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థుల ఆరోగ్యానికి విద్యార్థులకు అందిస్తున్న ఆర్‌బీఎస్‌కే (వైద్య సేవలు 'రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం)లో భాగంగా శనివారం పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి, డా.డాక్టర్ షాభిహా ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, జనరల్ పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో చదివే 191 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 19 మంది విద్యార్థులకు కంటి అద్దాల అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ విద్యార్థులకు కంటి విజన్ స్క్రీన్, కంటి పరీక్ష నిర్వహించి ఎవరికైతే దృష్టిలోపం ఉందో వారికి ఒక జత కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ సేవలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, బాల్యం నుంచే దృష్టిలోపం సరిదిద్దడం వల్ల బాలల భవిష్యత్తు బాగుంటుందని పాఠశాల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు విజయ లక్ష్మీ, ఎఎన్ఎం భావాని ,ఉపాద్యాయులు శ్రీలత, అనిత, మమత, రోజా, విద్యార్థులు, తదితరులున్నారు.

విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరం

- ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు
- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

విద్యార్థులకు విద్యా ఎంత అవసరమో క్రీడలు కూడా అంతే అవసరమని అందుకే క్రీడారంగంలో కూడా అదే స్థాయిలో రాణించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం ముగింపు సందర్భంగా స్థానిక సాయి జీడీఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతుల పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో క్రీడారంగంలో అనేకమందికి ఉద్యోగ అవకాశాలు వచ్చినట్లు వారు గుర్తు చేశారు. మూడు రోజులపాటు గజ్వేల్ మండలంలో వివిధ పాఠశాల విద్యార్థులు గజ్వేల్ లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడాత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామీణ క్రీడల్లో విద్యార్థులు విద్యార్థినిలు రాణిస్తున్నారని వారు చెప్పారు. గ్రామీణ క్రీడల్లో ఏర్పాటుచేసిన అన్ని క్రీడల్లో అండర్ 14, 17 విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు వారు తెలిపారు. మండలంలో మూడు వేల మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్నట్లు వారు చెప్పారు. ఖో, ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జకీర్, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, మండల విద్యాధికారి వై. కృష్ణ, సాయి జీడీఆర్ ప్రిన్సిపాల్ సోమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక బహిష్కరణ నిందితులందరిని అరెస్టు చేయండి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

భారత రాజ్యాంగం ప్రకారం మనుషు లందరు సమానమని గౌతోజిగూడ గూడలో డప్పు కొట్టాడాన్ని నిరాకరించిన దళితులను సాంఘిక బహిష్కరణ చెసిన సంఘటనకు కారణమైన నిందితులందరిని తక్షణమే అరెస్టు చేయాలని శనివారం డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా అధ్యక్షులు దుబాష్ సంజీవ్, కార్యదర్శి దయాసాగర్, ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణులు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య హైదరాబాద్ అయన ఛాంబర్.లో వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు దళిత కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణ చేసిన గౌతోజిగూడ బాధితులు నర్సమ్మ చంద్రం, అర్జున్ కుటుంబ సభ్యులను కలిసి కమిషన్ చైర్మన్ అండగా ఉండాలని, బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం చర్యలు తిసుకునే విదంగా చూడాలని, ప్రధాన నిందితులందరిని తక్షణమే అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించాలని కోరారు.అంటరానితనం పాటించకుండా ప్రజలకు అవగహన కల్పించాలని ఆర్డీఓ, డీఎస్పీలను చైర్మెన్ ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

యువతకు భగత్ సింగ్ వీరోచిత పోరాటాలు ఆదర్శనీయం

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సోమారపు స్వామి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబం ఎక్కి ప్రాణాలర్పించిన అమర వీరుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ నేటి యువతకు ఆయన వీరోచిత పోరాటాలు ఆదర్శనీయమని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సోమారపు స్వామి అన్నారు. శనివారం భగత్ సింగ్ 117వ జయంతిని వేడుకలు పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ దుబ్బాక మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనూగు సెంట్రల్లో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత ఘర్షణలకు దారి తీసే విధంగా ఆలోచనలు ఉన్నాయని అన్నారు. నూతన విద్యా విధానం తీసుకువచ్చి అందులో మతాన్ని అంటించే విధంగా చేస్తున్నారని అన్నారు. నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాల మీద భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రణయ్, భరత్ కుమార్, అశోక్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

పత్తి, ఆయిల్ ఫామ్ తోటలు పరిశీలన



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఇమాంబాద్ గ్రామంలో శనివారం వ్యవసాయ శాఖ అధికారులు పత్తి, ఆయిల్ ఫామ్, వరి సాగును పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ వాతావరణ మార్పులతో రైతులు జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను సలహాలను తీసుకోవాలని తెలిపారు. సీజన్‌ను బట్టి వచ్చే వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని రైతులకు తెలిపారు. పంటలను ఎప్పటికప్పుడు పరిశీలించి అనుమానం వస్తే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

టీపీఎస్ఎఫ్ అధ్యక్షులుగా అమరేందర్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల టీపీఎస్ఎఫ్ (తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్)అధ్యక్షులుగా వి.అమరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ నంగునూరు మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా వి. అమరేందర్ (దర్గపల్లి), ఉపాధ్యక్షులుగా ఎస్. అనిల్ కుమార్ (అంక్షాపూర్), ప్రధాన కార్యదర్శిగా ఎల్. రమేష్ (బద్దిపడగ), కోశాధికారిగా మహమ్మద్ అర్షద్ (వెంకటాపూర్)లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అమరేం దర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా సంఘ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విధి నిర్వహణలో కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు మాధురి, మహిపాల్, లలిత, సతీష్, శోభ, కృష్ణవేణి, సౌమ్య దేవేందర్, అనిత, సృజన పాల్గొన్నారు.

18 ఏళ్లు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

- జనగామ ఆర్డీవో ఈఆర్వో కొమురయ్య



నవతెలంగాణ-మద్దూరు

18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జనగామ ఆర్డీవో ఈఆర్వో కొమురయ్య అన్నారు. శనివారం మద్దూరు తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది బీఎల్వోల సూపర్వైజర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రీసన్ 2025లో భాగంగా జనవరి 1- 2025 వరకు 18ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. ఫారం 6 దరఖాస్తులు, మరణించిన వారిని గ్రామంలో లేని వారి నమోదు ఫైళ్లను పరిశీలించినట్లు చెప్పారు. ఓటు హక్కు కల్పించుటకు బీఎల్వోల సూపర్వైజర్ లకు సిబ్బందికి తగు సూచనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ్ కుమార్, ఆర్ఐ రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీవో25ను సవరించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

నూతనంగా మిరుదొడ్డి మండల విద్యాధికారిగా శ్రీ జి. ప్రవీణ్ బాబు నియామకమైన సందర్భంగా వారిని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శాలువాతో సత్కరించారు. వారికి అభినందనలు తెలియజేశారు. మండల విద్యాభివృద్ధిలో, విద్యారంగ సమస్యలను వెను వెంటనే పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము విడుదల చేసిన జీవో నెంబర్ 25 ను సవరించాలని డిమాండ్ చేశారు. సర్దుబాటు కు ముందే బదిలీ అయిన యస్.జీటీ లను రిలీవ్ చేయాలని, అప్పీల్స్ ను సానుకూలంగా పరిష్కరి ంచాలని డిమాండ్ చేశారు. జీవోలోని నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయటం వలన పాఠశాలలకు నష్టం కలుగుతుందని, పలు పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారి మూసివేతకు దారితీస్తాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.26 వేలు చేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సందబోయిన ఎల్లయ్య, కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్, సిద్దిపేట కలెక్టరేట్

ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, మున్సిపల్, గ్రామపంచాయతీ, ప్రభుత్వ కార్యాలయంలో, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంద బోయిన ఎల్లయ్య, కాముని గోపాలస్వామిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ ప్రకారం ప్రతి ఐదు ఏళ్లకు ఒకసారి కార్మికుల కనీస వేతనాలు జీవోలు సవరించాలని చెబుతున్న 2005లో గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ అనంతరం వేతనాలు జీవోలు సవరించలేదు. దీంతో కార్మికుల యొక్క నిజ వేతన స్థాయి పడిపోయింది. కార్మికుల యొక్క అవసరాలు తీరడం లేదు. పెట్రోలు, డీజిల్ నిత్యవసర సరుకులు, ఇంటి అద్దెలు, విద్య, వైద్యం, ఖర్చులు అనేక రెట్లు పెరిగిన కార్మికుల యొక్క వేతనాలు మాత్రం పెరగడం లేదు 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్ణయం ప్రకారం వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, వర్గల్, ములుగు, మర్కుక్, మండలాల్లో ఉన్న పరిశ్రమలు కనీస వేతనాలు అమలు చేయడం లేదు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ బోనసు బ్యాంకు ద్వారా వేతనాలు యూనిఫామ్, చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయడం లేదు. అనేక పరిశ్రమంలో 12 గంటల పని విధానం అమలు చేయడం జరుగుతుంది. ఓటీ డబ్బులు వేతనం ఇవ్వడం లేదు. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించడం లేదు. మహిళా కమిటీలు ఏర్పాటు చేయడం లేదు. అనేక పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు పాటించకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. గ్లౌజులు ,మాస్కులు , సేఫ్టీ పరికరాలు షఉస్ ఇవ్వడం లేదు.అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టం ప్రకారం కార్మికులకు సంక్షేమ సౌకర్యాలు కల్పించడం లేదు. జిల్లాలో సుమారు లక్ష మంది ఈఎస్ఐ బీమా సభ్యులు ఉన్న ఈఎస్ఐ స్థానిక కార్యాలయం, డిస్పెన్సరీ లేవు జిల్లాలో గ్రామపంచాఇ యతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు రావడం లేదు. సిద్దిపేట మున్సిపల్ లో80 మంది కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తున్నారు. కావున నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని కార్మిక సంక్షేమ చర్యలకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాల్ నర్సయ్య, నాయకులు గుర్రం నరసింహులు, దొబ్బెట రాజయ్య, వినోద, రాజయ్య, కవిత, నరసింహులు,సురేష్ యాదగిరి రాములు మల్లేశం నర్సింహులు నాగరాజు నగేష్ కనుకవ్వ మహాలక్ష్మి కుమార్ తదితరులు పాల్గొన్నారు



పరిశోధన సంస్థలో ఘనంగా స్వచ్ఛత హీ సేవా

నవతెలంగాణ- ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్‌సీఆర్ఐ)లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ యూనిట్ల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలతో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వందమందికి పైగా వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని కళాశాలలో వ్యర్థంగా ఉన్న పేపర్, ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లాస్టిక్ సంచులు, కార్బోర్డ్, పెన్నులు, పుస్తకాలను సేకరించి అలంకార వస్తువులను తయారు చేశారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎస్.శ్రీనిధి మాట్లాడుతూ.. " విద్యార్థులు సమాజానికి ఏదైనా చేయాలనే సంకల్పంతో చదివినపుడే భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. విద్యార్థులు చదువుకుంటూనే సామాజిక స్పృహ అలవర్చుకోవాలి. సమాజం పట్ల ప్రేమ, బాధ్యత కలిగి ఉండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. ఎక్కువ ప్రాధాన్యతను మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతకు ఇవ్వాలి. ఇళ్ళల్లో, కార్యాలయాల్లో, వాణిజ్య, విద్యా సంస్థల్లో వాడిన వస్తువులను నిర్లక్ష్యంగా బయట పడేయకుండా వాటిని పునర్వినియోగించాలి. ప్రతి ఒక్కరూ 3ఆర్ ఫార్ములా రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్‌ను తప్పకుండా పాటించినపుడే స్వచ్ఛమైన పర్యావరణం సాధ్యమవుతుంది" అన్నారుఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కోఆర్డినేటర్ డాక్టర్ శాలిని మదల్కర్ తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిస్థితులను పరిశీలించిన అధికారులు

- తెగుళ్లు సోకకుండా సలహాలు సూచనలు
- శాస్త్రవేత్త డా.విజయ్ కుమార్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండల పరిధిలోని వివిధ పంటలను శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారులు పరిశీలించారు. శనివారం ఏరువాక కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల, సిద్దిపేట నుంచి శాస్త్రవేత్త మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా. విజయ కుమార్ స్థానిక ఏడీఏ, ఏఓల బృందంతో కలసి గజ్వేల్ మండలంలోని, పిడిచేడ్, బయ్యారం, ర్యాగట్ల పల్లి గ్రామాల్లో వరి, ప్రత్తి, మొక్కజొన్న కంది పంటలను పరిశీలించారు. ఇందులో బాగంగా

వరి పంట : వరి పంట పొట్ట దశ నుంచి వరి ఈనే దశలో ఉన్నదన్నారు. వరికి 40 కిలోల యూరియ, 15 కిలోల మ్యూరాట్ అఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా బురద పొలంలో వేసుకోవాలని రైతులకు సూచించారు . ఈ దశలో కాండం తొలుచు పురుగు ఉధృతి వలన తెల్ల కంకులు ఏర్పడే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. **నివారణ**-దాని నివారణకు కార్టాప్ హైడ్రాక్లో రైడ్ 50ఎస్పీ ఏ 2 గ్రా. లేదా ఎసిపేట్ 75 ఎస్పీ ఏ 1.5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ నేలాలో కురిసిన వర్షాలకు బాక్టీరియా ఎండకు తెగులు గమనించడం జరిగిందన్నారు. ఈ తెగులు నివారణకు నత్రజని ఎరువులు వేయడం తాత్కాలికంగా ఆపివేయాలన్నారు. తెగుళ్లను అరికట్టుటకు ఎగ్రిమైసిన్ 0.4 గ్రా., ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా. వారం వ్యవదిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు.**మొక్కజోన్న పంట** :మొక్కజోన్నలో ప్రస్తుతం ఉన్న దశలో కత్తెర పురుగు ఉధృతి తక్కువగానే ఉందన్నారు. నివారణకు క్లోరాంట్రానీలిప్రోల్ 0.4 మీ.లి/ లీ, స్పైనోటోరామ్ 0.5 మీ.లి ఒక లీటరు నీటికి కలిపి మొక్క సుడిలో మందు ద్రావణం పడేటట్టు పిచికారి చేయాలన్నారు. **కంది పంట:** కందిలో అధిక వర్షాలకు ఎండుతెగులు గమనించడం జరిగింద న్నారు. ఈ తెగులు సోకినా మొక్కలు పూర్తిగా కాని కొంత బాగం కాని ఎండిపోతాయన్నారు. తెగులు వ్యాపించకుండా ఉండడానికి మెటాలక్సిల్ 2గ్రా, కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి తెగులు సోకిన మొక్కల చుట్టూ తడిసేలా పోయాలన్నారు. కందిలో ఆకు ముడుత, పిందే ముడుత పురుగు ఆశించినట్లు గమనించిడం జరిగినదన్నారు. **నివారణకు**-దీని నివారణకు క్లోరిపైరిపాస్ మందు 2.5 మి.లీ. ను లీటరు నీటికి కలిపి, వేప నూనెతో కలిపి ఎకరాకు 8 పంపులు పొద్దటి పూటలో,పంటకు పిచికారి చేసుకోవాలన్నారు. **పత్తి పంట** :పత్తిలో పూత, పిందే రాలడం గమనించామన్నారు. దాని నివారణకు 1 మీ.లి ప్లానోఫిక్స్ ఐదు లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ప్రస్తుత బెట్ట పరిస్థితులలో ప్రత్తిలో రసం పిల్చు పురుగుల ఉధృతి గమనించడం జరిగిందన్నారు. వాటి నివారణకు ఎసిపేట్ 1.5 గ్రా, ఎసిటమిప్రిడ్ 0.2 గ్రా. లేదా థైయోమెథాక్సమ్ 0.2 గ్రా,ఎమిడాక్లోప్రిడ్ 0.25 మీ.లి ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ,గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్, ఎఓ నాగరాజు, ఎఈఓ లు గణేశ్, జ్యోతి,మాధవి, రైతులు పెద్దిరెడ్డి రంగారెడ్డి,మన్నె అశోక్,పిట్ల స్వామి,,సందమైన శ్రవణ్,పవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

సీడ్స్ బాల్ చాలా అద్భుతమైన ఆలోచన

- పతి ఒక్కరూమొక్కలునాటి, వాటిని పరిరక్షించాలి
- ఉపాధ్యాయుడు కాశినాదం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

సీడ్స్ బాల్ చాలా అద్భుతమైన ఆలోచన అని, వాసవి, వనిత క్లబ్ సేవలు అభినందనీయమని అహమ్మద్ నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కాశినాదంఅన్నారు. శనివారం మండల పరిధిలోని కోమటి బండ అహమ్మద్ నగర్ ప్రాథమిక పాఠశాలలో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో రేండవ రోజు సీడ్ బాల్స్ తయారు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తయారుచేసి మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం చాలా సంతోషకమన్నారు. మొక్కలు నాటడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. అనంతరం వాసవి క్లబ్ వనిత క్లబ్ అధ్యక్షులు మరియాల అనిత మాట్లాడుతూ మొదటి రోజు పది వేలు సీడ్ బాల్ తయారు చేశారన్నారు. రెండవ రోజు 5 వేలు పైగా సీడ్ బాల్స్ తయారు చేశారన్నారు. వాసవి క్లబ్ వనిత వారి సూచన మేరకు వివిధ రకాల చెట్ల విత్తనాలు, మట్టి బాల్స్ తయారు చేయించి వాటిని చల్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత, క్లబ్ పీఆర్ఓ, జగ్గయ్యగారి లత, చందా శైలజ, సిద్ధి నాగశ్రీ, వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు, పాఠశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రపంచ హృదయ దినోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

అర్బన్ హెల్త్ సెంటర్ నాసరపురా లో వరల్డ్ హార్ట్ డే (ప్రపంచ హృదయ దినోత్సవం) పురస్కరించుకొని ఆరోగ్య అవగాహన కార్యక్రమం, ఆరోగ్య సిబ్బందికి బీపీ, షుగర్, లిపిడ్ ప్రొఫైల, హెచ్ బి ఏ 1 సి, ఎత్తు, బరువు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాలతో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. 30 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా బీపీ, షుగర్, క్యాన్సర్ కు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని, ఇవన్నీ కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని తెలిపారు. గుండెపోటు మరణాలను అరికట్టాలంటే ప్రతి వ్యక్తి తన జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూచించారు. తృణధాన్యాలతో కూడిన ఆహారాన్ని , పీచు పదార్థాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీ కళ, అంబేద్కర్ నగర్ వైద్యాధికారి డాక్టర్ సాయి కిరణ్, ఎన్సీడీ కోఆర్డినేటర్స్ రాజేందర్, వెంకట్రమణ, ప్రియదర్శని, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయపోల్ విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి



నవతెలంగాణ - రాయపోల్

రాయపోల్ మండల నూతన విద్యాధికారిగా సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం ఎంఈఓ కార్యాలయంలో రాయపోల్ మండలం రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, మండల నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి రాయపోల్ నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, బేగంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, సీఆర్పీలు, మండల జర్నలిస్టులు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, సీనియర్ జర్నలిస్ట్ మహేందర్ రెడ్డి, జర్నలిస్టులు ఉషనగళ్ళ నర్సింలు, పోతరాజు కనక స్వామి, కొంగరి శ్రీనివాస్, సీఆర్పీల యాదగిరి స్వామి గౌడ్ ఎల్లా గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు జీవోను ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ -నంగునూరు

ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా రూపొందించిన జీవో 25ను తక్షణమే రద్దు చేయాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ విరామ సమయంలో ఉపాధ్యాయులందరూ జీవోకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా జీవో ఉందని, సర్దుబాటు పేరుతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తక్షణమే ఈ జీవోను రద్దు చేయాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు బాలకిషన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రు లందరూ కలిసి ఉద్యమించాలని ఎస్.జీ. టీ.యూ నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి కోరారు. ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ జీవో ను రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని, ఉపాధ్యాయులందరూ కలిసి రావాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం కోశాధి కారి గోవర్ధన్ ఉపాధ్యాయులను పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తాం


-వర్గల్ మండల తహసీల్దార్ బాలరాజు



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ గ్రామ శివారులో ఉన్నటువంటి టీజీఐఐ వద్ద భూ నిర్వాసితులు గత వారం రోజులుగా ఆందోళన చేపట్టారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునే ందుకు వర్గల్ మండల తహసీల్దార్ బాలరాజు తన సిబ్బందితో రైతుల వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో తనకు అందజేస్తే ఉన్నత అధికారులకు నివేదికను పంపించి తమకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కొంతమంది రైతులు ఇచ్చినటువంటి లిఖితపూర్వక దరఖాస్తును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా బాధ్యతలు



నవతెలంగాణ-తొగుట

మండల విద్యాధికారిగా వి. నర్సయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విద్యాధికారిగా విధులు నిర్వహించిన సత్తు యాదవ రెడ్డి చిన్న కోడూరు మండలానికి బదిలీ వెళ్లారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పుల్లగుర్ల రామ చంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

రుణమాఫీ పై హరీశ్‌రావు మాటలన్నీ అబద్దాలే



నవతెలంగాణ-నంగునూరు

రుణమాఫీ పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మాట్లాడిన మాటలన్నీ అబద్దాలేనని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఉండి రుణమాఫీ చేయనోడు అరునెలలుకే ధర్నా చెయ్యడం సిగ్గుచేటన్నారు .బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ధర్నా చేసి రైతులకోసం అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు బీఆర్ఎస్ హయంలో మాట్లాడిన మాటలు వినేందుకు సిద్దిపేట నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు.ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు అనరాజు నాగరాజు, రాగుల కనకయ్య గౌరబోయిన సంపత్, జంగిటి శ్రీనివాస్, రాగుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడంలో ముందుంటా

-వంగ రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడు ముందు ఉంటానని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. లక్ష విలువగల జిరాక్స్ మిషన్‌ను అందించారు. ఆఫీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిరాక్స్ యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల కోసం తన వంతుగా సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షౌకత్ అలీ, మాజీ సర్పంచ్ పరుశరాములు, మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోడి దేవేందర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ మాట్ల లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ పల్లె కనకంబరం పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు

ఓటర్ జాబితాలో ఫైనల్ లిస్టు



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఓటర్ జాబితాలో ఫైనల్ లిస్టును సవరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో గణేష్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఫైనల్ ఓటర్ జాబితాను వార్డ్ వారిగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల సహకారంతో బీఎల్వోలు నిర్వహించిన ఓటర్ల నమోదు కార్యక్రమంను ఆఖరి సారిగా పంచాయతీల వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఎంఈఓ ప్రవీణ్ బాబు సూపరిండెంట్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దాసర్ల పల్లిలో పౌరహక్కుల దినోత్సవం



నవతెలంగాణ-ములుగు

అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని సిహెచ్ విజయ్ కుమార్, తహసీల్దారు ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలో దాసర్లపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో కులాలకు మతాలకు అతీతంగా కలసి మెలసి ఉండలన్నారు. గ్రామంలో బాల్య వివాహాలు, బడిఈడు పిల్లలను వెట్టి చాకిరి చేయిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. వృద్దులైన తల్లిదండ్రులను సరంక్షించాల్సిన బాద్య త వారసుల పై ఉందన్నారు. బ్రుణ హత్యలుచేస్తే కటకటాల పాలు కాయమ న్నారు. గ్రామంలో జరిగిన వినాయక నిమర్జన సమయంలోజరిగిన గొడవను దృష్టిలో పెట్టుకొని ,అందరూ స్నేహపూర్వకంగా మెలగలన్నారు. ఈ కార్యక్రమ ంలో ఎంపీ ఓ నరసింహా రావు, గ్రామ మాజీ సర్పంచ్ మాజీ ఉప సర్పంచ్ కుల, మత పెద్దలు ,గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

పురుగుమందుల వినియోగంలో అవగాహనుండాలి

-మండల వ్యవశాఖాధికారి సంతోష్ సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

వ్యవసాయ సాగు పంటల్లో తెగుళ్ల నివారణ వినియోగించే పురుగుమందుల వినియోగంపై అవగాహనుండాలని మండల వ్యవసాయ శాఖాధికా రి సంతోష్ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని అయా గ్రామా ల రైతు వేదికల్లో పురుగు మందుల కొనుగోలు, మోతాదు వినియోగం, నాణ్యత ప్రమాణాలు గుర్తింపు వంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు రేణుకా , మౌనిక, రచన, భరత్ కుమార్, విజయ్, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 29 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

చదువుతోపాటు చట్టాలపై అవగాహన ఉండాలి



- సీఐ శ్రీను

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాఘవపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను, మాట్లాడుతూ బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల సోషల్ మీడియా సైబర్ క్రైమ్స్ మైనర్ డ్రైవింగ్ సెల్ఫ్ డిఫెన్స్ డయల్ 100 ప్రాముఖ్యత సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి వివరించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ సిబ్బంది కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుల్ ప్రవీణ్, పాల్గొన్నారు.

సంపూర్ణ మూర్తిమత్వమే విద్యా లక్ష్యం



- జిల్లా సెక్టోరియల్ అధికారి భాస్కర్

నవతెలంగాణ-కొండపాక

సమన్వయము, సహకారము నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా వ్యక్తిని సంపూర్ణ మూర్తిమత్వం వైపు తీసుకెళ్లడమే విద్య అంతిమ లక్ష్యమని ప్రతి విద్యార్థి వాటిని సాధించడం కోసం కృషి చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి భాస్కర్ అన్నారు. కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి విఠల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన నో బ్యాక్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విచ్చే మాట్లాడారు. ప్రతి నెలలో నాలుగవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నో బ్యాగ్ డే నిర్వహిస్తు న్నామన్నారు. విద్యార్థులు నిరంతరం పుస్తకాలతోటే కాకుండా వివిధ సృజనాత్మక కార్యక్రమాల ద్వారా సమాజం పట్ల అవగాహన, పిల్లల మధ్య సమన్వయం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం కోసమే నో బ్యాక్ డే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నో బ్యాక్ డే సందర్భంగా పిల్లల్లో ఆలోచనాత్మకతను, విమర్శనాత్మక ఆలోచ నను పెంపొందించడానికి ఇంటరాక్టివ్ లెర్నింగ్, గ్రూప్ చర్చలు, సృజనాత్మక కార్యక్రమాలను, ఐస్ బ్రేకర్ గేమ్స్ నిర్వహించారు.

మంత్రి రాజనర్సింహను కలిసిన కొండపోచమ్మ నిర్వాసితులు

నవతెలంగాణ- ములుగు



రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజన ర్సింహను ఆయన నివాసంలో శనివారం కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులు కలిసి సాగర్‌లో భూములు, ఇల్లు కోల్పోయిన వారికి ఇప్పటికీ కొంతమందికి ప్యాకేజీలు, ఇల్లు ఎలాంటివి రాలేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే మంత్రి స్పందించి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి త్వరలో ఎవరెవరికి ప్యాకేజీలు ఇల్లు రాలేదో విచారణ చేసి తొందరగా అందరూ లబ్ధి పొందే విధంగా అధికారుల చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల మాజీ ఎంపీపీ వెంకటరామిరెడ్డి, ఎడ్ల పోశయ్య, ఎడ్ల సాయికుమార్, బాధితులు పాల్గొన్నారు.

మాదిగ సంఘం కుల సదరు పెద్దమనిషి గా నాగేశ్వరరావు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మాదిగ సంఘం కులస్తుల సమావేశం శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ రేణుక మాత దేవాలయంలో జరిగింది. సమావేశంలో కుల సదరు పెద్దమనిషి (అధ్యక్షుడు)గా ముస్త్యాల నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన కులస్తులకు, పెద్దలకు నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు డాక్టర్ ఆర్.పరమేశ్వర్,ఎం. బాలనరసయ్య,ఎం. కిష్టయ్య, బి.మనోహర్,ఎం. స్టీవెన్, బి.రత్నం, కె. ఎలిషా, కె. భాస్కర్, ఎం. సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట



భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ మాట్లాడుతూ దేశం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ ప్రతి ఒక్కరికి ఆదర్శం అని అన్నారు. సెంట్రల్ లోని బీజేపీ ప్రభుత్వ ఆలోచనలు మత ఘర్షణలకు దారి తీసే విధంగా ఉన్నాయని అన్నారు. నూతన విద్యా విధానంలో మతాన్ని జోడించే విధంగా విధివిధానాలు ఉన్నాయన్నారు. మతోన్మాదాన్ని నిర్మూలిస్తేనే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్ భాను, శ్రీకాంత్, రమేష్, రాజు, పవన్ పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే.... అండగా ఉంటా



-నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి, నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజాంబాద్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఒక్కసారి అవకాశం ఇస్తే అండగా ఉండి ప్రజాసేవను అందిస్తానని నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పట్టభద్రుల నుంచి నిరుద్యోగ భృతి ఇవ్వాలని చాలా రోజుల నుంచి డిమాండ్ ఉందని, ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగులకు తప్పకుండా అండగా ఉంటానని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రంథాలయాలు, లైబ్రరీలు, స్టడీ సర్కిల్ ప్రతి జిల్లాలో ఉండేలా చూస్తామని తెలిపారు. స్టడీ సర్కిల్ లో పర్మినెంట్ గా నిరుద్యోగులకు పర్మినెంట్ కోచింగ్ ఉండేలా చూస్తానన్నారు. ఓటింగ్ శాతం తప్పకుండా పెంచాలని పట్టభద్రులను కోరారు. పుట్టభద్రులు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకొని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు.

టీజీవో సిద్దిపేట జిల్లా బ్రాంచీ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీఓ) సిద్దిపేట జిల్లా బ్రాంచ్ కి అధ్యక్షుడిగా డాక్టర్ శ్రీరాం రెడ్డి, కార్యదర్శిగా చెన్ను శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శ్యామ్, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారులు రామారావు, రంగారెడ్డిలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ గత కమిటీ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అసోసియేట్ ప్రెసిడెంట్ గా కొండల్ రెడ్డి, ట్రెజరర్ గా నరసింహ, వైస్ ప్రెసిడెంట్లు గా సురేష్, సుజాత, జయ శ్రీ, సంయుక్త కార్యదర్శులుగా రాధిక, ఖాజా, సువర్ణ దేవి, కార్యాలయ కార్యదర్శిగా అయోధ్య రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రెటరీ గా నర్సింలు, ఈసి మెంటర్స్ గా భాస్కర్ రెడ్డి, పరశురాం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పూర్ణచంద్, పబ్లిసిటీ సెక్రెటరీ గా వినయ్ కుమార్, కల్చరల్ సెక్రెటరీ గా శ్రీనివాస్ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రెటరీగా శ్రీనివాస్ రావు ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీజీఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, సెక్రెటరీ ఏనుగుల సత్య నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, ట్రెజరర్ ఉపేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, లేడి రెప్రజెంటేటివ్ దీప రెడ్డి, ఈసి మెంబర్ యాదగిరి పాల్గొని, అభినందనలు తెలిపారు.

గోపులాపూర్ చెక్ డ్యాంలో చేప పిల్లల వితరణ

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



నారాయణరావుపేట మండల పరిధిలోని గోపులాపూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తులు సొంత డబ్బులతో 30 వేల చేపలను చెక్ డ్యామ్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులకు ఏర్పాటుచేసిన సొసైటీల ద్వారా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని కోరారు.

108 సిబ్బంది ఎల్లప్పకు స్టార్ ఈఎంటీ అవార్డు

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక లోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో 108 వాహనంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్(ఈఎంటీ) గా పనిచేస్తున్న న్యాలపల్లి ఎల్లప్పకు 'స్టార్ ఈఎంటీ' అవార్డు దక్కింది. 2024 -జూన్ మాసంలో ఎల్లప్పచేసిన నాణ్యమైన సేవలకు గాను అభినందిస్తూ ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

ప్రమాదవశాత్తు రైతు తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. ఈ ఘటన అక్బర్ పేట భూంపల్లి మండలం పరిధిలోని ఎనగుర్తి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్ఐ హరీష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఎనగుర్తి గ్రామానికి చెందిన కమటం యాదగిరి(42) తన వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి మోటర్ ఆన్ చేసిన నడవలేదు. మోటర్ రిపేర్ ఉందని కటింగ్ ప్లేయర్ తీసుకరమ్మని తండ్రికి లక్ష్మి నారాయణ చెప్పాడు. సామాను తీసుకుని వెళ్లిన లక్ష్మి నారాయణకు తన కొడుకును ఎంత పిలిచినందుకు కనబడలేదు. దీంతో తండ్రి యాదగిరిని వెతుక్కుంటూ వెళ్లి చూసేసరికి ట్రాన్స్ఫార్మ్ కు ఉన్న జంపర్ రాడ్ పట్టుకుని ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెంది విగత జీవిగా కనిపించాడు. చుట్టూ ప్రక్కల ఉన్నవారి సహాయంతో కుటుంబీకులకు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్ట్ మార్ట్ నిమిత్తం దుబ్బాక ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి లక్ష్మి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, గ్రామస్తులు కోరారు.

మార్క్సిజమే మానవాళి విముక్తికి మార్గం

- ప్రభుత్వాల అండతో బడా కార్పోరేట్లు శత కోటీశ్వర్లుగా అందళమెక్కుతున్నారు
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

మార్క్సిజమే మానవాళి విముక్తికి మార్గమని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. చేర్యాల మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామంలో శనివారం సీపీఐ(ఎం)గ్రామ శాఖ మహాసభ దాసరి కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిధిగా ఆముదాల మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ నేడు కులాలు, మతాలు, ప్రయివేటీకరణ పేరుతో మానవ మనుగడను హరించే విధంగా బడా కార్పొరేట్లు ప్రభుత్వాల అండతో కోటీశ్వరులు శతకోటీశ్వర్లుగా అందళమెక్కుతూ వీరు అనుసరించే విధానాల వల్ల పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, ఇది దేశ ప్రగతికి, ప్రజలకు ఆటంకంగా తయారైందన్నారు. ప్రజల విముక్తికి మార్క్సిజమే సరైన మార్గమని తెలిపారు.ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానమేనని, ఈ ప్రభుత్వ విధానాలను ఎండగట్టే మార్గమే మార్క్సిజమన్నారు. మార్క్సిజం తోనే సమ సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలపై పార్టీ కార్యకర్తలు అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలన్నారు. రైతు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదలను కలుపుకొని ఐక్య సంఘటనతో మార్క్సిజం వెలుగులో గ్రామాల్లో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా దండ్ల రమేష్, సోషల్ మీడియా గ్రామ బాధ్యునిగా బొడ్డు ప్రకాష్‌లు ఎన్నికయ్యారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మండల కమిటీ సభ్యులు మోకు దేవేందర్ రెడ్డి, నాగపురి కనుకయ్య, గొర్రె శ్రీనివాస్,ఎస్డీ ఇస్మాయిల్, మోకు ఇంద్రం, ఆముదాల రంజిత్ రెడ్డి, గంధాల బాలు, ధన్న కొమరయ్య, బండ కింది సంపత్, నగేష్, గొలుసుల సురేష్, రాజు, కిరణ్, మౌనిక, లలిత, సువార్త, భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఇటీవల ఎంఈఓగా పదోన్నతి పొందిన ఏ.రాజ ప్రభాకర్ రెడ్డి శనివారం సందర్శించారు. మధ్యాహ్న భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరును, డీఎస్సీ ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాస్ పరీక్షల విధానాన్ని, దాని ఔన్నత్యాన్ని తెలుపుతూ, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, న్యాస్ పరీక్షల్లో ఆరో తరగతి, 9వ తరగతి విద్యార్థులు ప్రతిభా కనబరిచి మన జిల్లా యొక్క ఉత్తమ ఫలితాలను ప్రదర్శించా లని సూచించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మనోహర్ మాట్లాడుతూ పాఠశాలలో స్కావెంజర్ సమస్య, పాఠశా లలో తరగతి గదుల కొరత చాలా ఉందని, లైబ్రరీ కొరత, సైన్స్ ల్యాబ్ పరికరాల కొరత ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ఎంఈఓ ను ఉపాధ్యా యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల సరస్వతి, ప్రభు, అశోక్ రెడ్డి, మల్లయ్య, వెంకట నరసింహరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయి నుంచి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రోల్ల నవీన్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపటరూరల్



పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రోళ్ల నవీన్ కుమార్ అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా శనివారం సిద్దిపేట రూరల్ మండలం చింతమడక కెవిఆర్ఎస్ జడ్పీహెచ్ఎస్ చింతమడక పాఠశాలలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో భగత్ సింగ్ పాఠశాల నుంచి ప్రశ్నించేతత్వాన్ని ఎంచుకున్నారన్నారు. నేడు విద్యారులు కూడా భగత్ సింగ్ ఆలోచన విధానంతో ముందుకె ళ్లాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజిత్,శ్రీశైలం, ఉపాధ్యాయు లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ చాలా కీలకం

- సోషల్ మీడియా, సినిమాలకు అట్రాక్టివ్ కావొద్దు
- సైబర్ నేరాలు, అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- గజ్వేల్ సీఐ బి.సైదా





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని సోషల్ మీడియా సినిమాలకు, అట్రాక్టివ్ అయి జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ సీఐ బి సైదా అన్నారు. శనివారం గజ్వేల్ సెంట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినిలకు షీ టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఐ సైదా మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించమన్నారు.ప్రతి విద్యార్థిని గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్,గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్ దూరంగా ఉండాలన్నారు.సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు ందన్నారు. షీటీం యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి అవగాహన కల్పిం చామన్నారు. ఎవరైనా అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూ ర్వకంగా వెంబడించిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వెంటనే డయల్ 100సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సిస్టర్ సుష్మ అధ్యాపకులు,గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు

ప్రారంభించారు..తాళం వేశారు..!

- ఎమ్మెల్యే తీరుపై బీఆర్ఎస్ శ్రేణుల అగ్రహం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించి విద్యార్థులకు వినియో గంలోకి తీసుకురాకుండా తాళం వేశారని బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మూత్రశాలలు ప్రారంభించి విద్యార్థులు వినియోగంలోకి తీసుకురాకుండా తాళం వేసి ఉండడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఖండించారు. తుతూ మంత్రంగా ప్రారంభోత్సవాలు చేసి వినియోగం విస్మరించడం సరైందికాదని..ఇప్పటికైనా ప్రారంభించిన మూత్రశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వినియోగలోకి తీసుకురావాలని ఎమ్మెల్యేను బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యారులతో ఎమ్మెల్యే ప్రజా భవన్‌ను ముట్టడిస్తామని బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరి ంచారు. నియోజకవర్గ నాయకులు పెద్దోళ్ల శ్రీనివాస్ యాదవ్, యువజన మండలా ధ్యక్షుడు బిగుల్ల మోహన్, నియోజకవర్గ బీఆర్ఎస్ వీ ప్రధాన కార్యదర్శి పొట్లపెల్లి శివకృష్ణ, ఉపాధ్యక్షుడు బిగుల్ల సుదర్శన్, యువజన నాయకుడు రాగుల ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి

నవతెలంగాణ-రాయపోల్



రాయపోల్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానో పాధ్యా యులు, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున ఉపాధ్యా యులను సర్దుబాటు చేయాలని ఎస్టీటీయూ రాయపోల్ మండల అధ్యక్షులు భాస్కర్ అన్నారు. శనివారం ఎస్టీటీయూ రాయపోల్ మండల శాఖ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలల, పదోన్నతుల్లో ప్రాథమిక పాఠశాలలకు,ఎస్జీటీ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొ న్నారు. రాయపోల్ మండలంలో వివిధ పాఠశాలల ఎస్జిటి ఉపాధ్యాయు లు జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాల కు ప్రధానోపాధ్యాయులు, ప్రతి తరగతి కి ఒక ఉపాధ్యాయుడు చొప్పున అన్ని పాఠశాలలో కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీటీయూ మండల ప్రధాన కార్యదర్శి ఎస్. నరసింహ, మండల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి

-ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పలత

నవతెలంగాణ-మద్దూరు



మూడేళ్ల నిండిన పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పలత కోరారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి, అంగన్వాడి కేంద్రంలో ఈసీసీఈ డే నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, భాష అభివృద్ధి, మేధో వికాసం, భావోద్వేగం అభివృద్ధిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రీ స్కూల్ అనేది ఆటపాటలు చేత నిర్వహించబడుతుందని చెప్పారు. పిల్లలకు ఆటపాటలు కథలతో సృజనాత్మకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ భార్గవి, అంగన్వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుల నియమాకానికి తల్లిదండ్రుల వినతి

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ జిల్లా విద్యా అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. మైలారం గ్రామానికి చెందిన 100 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్నారు. గతంలో ఈ పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు బోధించేవారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల సర్దుబాటు పేరున ముగ్గురు ఉపాధ్యాయులను ఇతర చోటకు పంపించడం వలన ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ముగ్గురు ఉపాధ్యాయులతో అన్ని తరగతుల విద్యార్థులకు బోధన చేయడం కష్టమవుతుందని భావించిన తల్లిదండ్రులు విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సరిపడా ఉపాధ్యాయులను నియమించకపోతే పాఠశాల భవనానికి తాళాలు వేసి విద్యార్థులను ప్రయివేట్ బడులకు పంపిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ వినతి పత్రంలో సుమారు 50 మంది విద్యార్థుల తల్లిదండ్రులు సంతకాలను జతచేస్తూ వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు.

పామ్ ఆయిల్ తోటలను పరిశీలించిన ఏఓ శ్రీనాథ్

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట శివారులోని ఇమాంబాద్ గ్రామంలో వరి తడి, పొడి, ఆయిల్‌పామ్ తోటలను మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో శ్రీనాథ్ శనివారం పరిశీలించారు. అదేవిధంగా లింగారెడ్డి పల్లి గ్రామంలో పత్తి, కంది పంటలను పరిశీలించారు. పంటలకు సంబంధించిన సూచనలను, సలహాలను రైతులకు ఇచ్చారు.

తుది ఓటర్ల జాబితా ప్రదర్శన

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల వార్డుల వారీగా తుది ఓటర్ల జాబితాను ఎంపీడీఓ బి.లక్ష్మప్ప శనివారం నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు ఓటరు లిస్టు డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఆవిష్కరించారు. అదే విధంగా ఆయా గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీగా ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులో అతికించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సౌందర్య నియామకం

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దుబ్బాక గర్ల్స్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ సౌందర్యను నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 నుంచి 26వ సంవత్సరం వరకు స్కూలు గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సౌందర్య పనిచేస్తారని, వీరి ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్రస్థాయి అండర్ 14, 17 బాల బాలికల పోటీలు జరుగుతాయని తెలిపారు. సౌందర్య మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, పేట టీఎస్ ప్రధాన కార్యదర్శి హరికిషన్ పాల్గొన్నారు.

వృక్షాలు మన జీవన విధానంలో ఒక భాగం

నవతెలంగాణ-తొగుట



వృక్షాలు మన జీవన విధానంలో ఒక భాగమని వృక్షాలు లేకపోతే మన జీవనం సాగించలేమని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి అన్నారు. శనివారం మండలంలోని చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు విత్తనా లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విత్తనాలను విద్యార్థుల సహకారంతో సీడ్ బాల్స్‌గా తయారు చేసి విద్యార్థులకు వృక్షాల యొక్క ప్రాముఖ్యతను గుర్తించి వివరించారు. ఈ సీడ్ బాల్స్ తయారీలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర్, ఉపాధ్యాయలయులు రాంబాబు, నగేష్, రాజలింగం, గంగ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్





మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన రాళ్ళబండి అంజయ్య చారి (78), ములుగు నర్సమ్మ(62) అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వేరువేరుగా బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి, చేరో రూ.5 వేల అర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు శివ, ర్యాకం స్వామి, లింగం, సాయిలు, తదితరులున్నారు..

పురుగుమందులు వాడకంపై అవగాహన

నవతెలంగాణ-జగదేవపూర్




జగదేవపూర్ మండలంలోని అన్ని రైతు వేదికల్లో ఆఫ్ లేబుల్ పురుగుమందుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జగదేవపూర్ రైతు వేదికలో మాట్లాడుతూ ఆఫ్ లేబుల్ పురుగుమందు అనగా పురుగుమందును వాడవలసిన మోతాదు కన్నా ఎక్కువ లేదా ఎక్కువగా వాడటం లేదా నిర్దేశించిన పంటలో కాకుండా వేరే పంటలో వాడడం లేదా నిర్దేశించిన పురుగుకు కాకుండా వేరే పురుగు నియంత్రణకు వాడటం అని ఇట్లా వాడటం ప్రమాదకరం, సిఫార్సు చేయకూడదని అన్నారు. పురుగుమందు పేరు, ఎక్స్పైరీ డేట్, బ్యాచ్ నెంబర్ లాంటివి తప్పనిసరిగా ఉండేటట్లు చూసుకోవాలని అలాగే పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఖలీల్, సమత శరణ్య, భాను ప్రకాష్, కృష్ణమూర్తి, కిరణ్, వివిధ గ్రామాల రైతులు, డీలర్స్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో సెయింట్ మేరీస్ విద్యార్థుల విజయకేతనం

-కరస్పాండెంట్ గోపు ఇన్నా రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఎస్‌జీఎఫ్ క్రీడల్లో సెయింట్ మేరీస్ విద్యార్థుల విజయకేతనం ఎగరవేశారని, ప్రజ్ఞాపూర్ సెంటిమెరిస్ పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. గజ్వేల్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల ఎస్‌జీఎఫ్ క్రీడలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 17 ఖోఖో బాలుర విభాగంలో ప్రథమ స్థానాన్ని, 17 బాలికల విభాగంలో ఖోఖో ద్వితీయ స్థానాన్ని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ఎస్ఎస్సీ విద్యార్థులు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా అండర్ 14 బాలికలు,ఖోఖో విభాగంలో ప్రథమ స్థానాన్ని, అండర్ 14 బాలుర ఖోఖో విభాగంలో ద్వితీయ స్థానాన్ని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ సీబీఎస్ఈ విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ కాటరాయప్ప, విజయ పాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి బట్టల పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి బట్టలు అందించినట్లు 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ తెలిపారు. శనివారం తన ఇంటి వద్ద సిబ్బందికి బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యాలతో ఉండాలని కష్టపడే పారిశుద్ధ్య సిబ్బందికి తనవంతుగా బట్టలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 25 ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలి

-యూఎస్‌పీసీ టీచర్ల సంఘం

నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్



జిల్లా సమీకృత కార్యాలయం ముందు యూఎస్‌పీసీ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల హేతుబద్ధికరణకు సంబంధించిన జీవో25ను వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ నాయకులు మాట్లాడుతూ.. జీవో పూర్తిగా అశాస్త్రీయమైనదని, ఇది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేసి ప్రయివేటు పరం చేయడంలో కుట్రలో భాగంగానే విడుదల చేశారని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుడు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలి, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. . ఈ కార్యక్రమంలో రాజులు, నరేందర్, శివాజి, సత్యకృష్ణ, మల్లేశం పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్‌లో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశా లలో ముందస్తు బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి హాజరై పాఠశాలలో దుర్గ మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పిన పండుగ బతుకమ్మ పండగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ సాంస్కృతి సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలన్నారు. బొడ్డెమ్మ ఆరంభం నుంచి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే ముందుగా ఆడుకుంటామన్నారు. బతుకమ్మకు అత్యంత ప్రీతికరమైనటువంటి గౌరీ మాతను గుమ్మడి పూలతో తయారుచేసి అమ్మవారి కృపమ పరిహారానికి చేసుకుంటారని తెలిపారు. ప్రత్యేక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా చేసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంటకు తగిన మోతాదులోనె మందును జల్లాలి

నవతెలంగాణ-కోహెడ



పంటలలో చీడపీడల నివారణకు రైతులు పంటకు తగిన మోతాదులోనె మందులను జల్లాలని ఏవో సతీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వరికోలు గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో మందులను జల్లి పంటను, భూ సారాన్ని కాపాడుకోవాలని సూచించారు. పురుగు మందులను కొనుగోలు చెసే ముందు ప్యాకింగ్, గడువు తేదిని చూసి తీసుకోవాలన్నారు. అలాగే ఎకరానికి కావల్సిన ద్రావణాన్ని ఒకేసారి తయారుచెసి పంపులో నింపే ముందే కలిపేసుకోవాలన్నారు. పిచికారి సమయంలో రక్షక దుస్తువులు ధరించాలన్నారు. అలాగే ఆహార పంటలపై మందు జల్లినపుడు సుమారు 7 నుంచి 10 రోజుల అనంతరం మార్కెట్‌కు పంపించాలని సూచించారు. వాడేసిన మందు డబ్బాలను ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దన్నారు. ఈ కార్యక్రమాలలో ఏఈవో శివకుమార్, టీ.ప్రణీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యువత భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-కోహెడ

నేటి యువత విప్లవ కెరటం షాహిద్ భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిట్యాల శేఖర్, మండల కార్యదర్శి కందుకూరి అంతయ్యలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో భగత్‌సింగ్ 117వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనె ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడని కొనియాడారు. అధికారంలోకి వచ్చిన ఏ పార్టీఐనా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ఇలాగే కొనసాగితే దేశవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పోరేషన్ చైర్మెన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ- రాయపోల్

తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ చైర్మెన్ నగరిగారి ప్రీతం ను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శనివారం హైదరాబాద్ చెంగిచెర్ల లోని ఆయన నివాసంలో కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అభివృద్ధిలో వెనుకబడిన దుబ్బాక నియోజకవర్గంలోని ఎస్సీ కుటుంబాలకు కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని ఎస్సీ కార్పోరేషన్ చైర్మెన్ నగరిగారి ప్రీతంను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సిందం శశికాంత్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు పంచమి రామస్వామి, కోనాపూర్ గ్రామ అధ్యక్షులు పంచమి కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి వినోద్, మిద్దె బాబు, ఎర్ర వరప్రసాద్ పాల్గొన్నారు.

రాజీ మార్గంతో ఇరు కుటుంబాల్లో ఆనందం

-లోక్ అదాలత్ లో 701 కేసుల పరిష్కారం
- హుస్నాబాద్ మున్సిఫ్ కోర్ట్ జూనియర్ జడ్జి శివరంజని



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాజీ మార్గంతో ఇరు కుటుంబాలలో ఆనందం కలుగుతుందని హుస్నాబాద్ మున్సిఫ్ కోర్ట్ జూనియర్ జడ్జి శివరంజని అన్నారు. శనివారం హుస్నాబాద్ కోర్టులో జాతీయ మెగా లోక్ పదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడితూ డ్రంక్ అండ్ డ్రైవ్, పిటికేసులు 701 పరిష్కారం కాగా రూ.8 లక్షల జరిమానా వచ్చినట్లు తెలిపారు. క్షణికావేశంలో వివాదాలకు పాల్పడకుండా ఆలోచన చేయాలని సూచించారు. సర్దుకుపోతే సమయం వృధా కాకుండా చట్టాలకు లోబడి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ జడ్జి కృష్ణ తేజ్ , ఏజీపీ వోగ్గోజు సదానందం, బారు ప్రెసిడెంట్ మురళీమోహన్, ఏపీపీఓ ఎం కె నాగరాజు, లోక్ అదాలత్ నెంబర్ సిహెచ్ రవీందర్ , జంగ విజయ పాల్గొన్నారు.

భగత్ సింగ్ జన్మ దిన వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో శనివారం భగత్ సింగ్ 117 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్ సింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేశం కోసం తన ప్రాణాన్నే తున ప్రానేయంగా వదులుకున్న భగత్ సింగ్ జన్మదిన దినాన్ని చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువకులు కృషి చేయాలన్నారు. ఆయన జీవితం యువతకు మార్గదర్శకం కావాలని పేర్కొన్నారు.

ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్న మైనంపల్లి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు బొప్పారం పద్మ రెడ్డి మనవడు అనారోగ్యంతో బాధపడుతూ బంజారాహిల్స్ రెయిన్బో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉండగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడు తూ వైద్యులతో మాట్లాడి చిన్నారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి, సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, పయ్యావుల ఎల్లం, అలకుంట మహేందర్ పాల్గొన్నారు.

చిత్రంతో భగత్ సింగుకు నివాళులు



నవతెలంగాణ-గజ్వేల్

భగభగ మండే అగ్నిఖనిక, విప్లవ వీరకిశోరం షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా సుద్ద ముక్కలను ఉపయోగించి 2 రోజులు శ్రమించి భగత్ సింగ్ అపురూప చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24 ఏళ్ల వయసులో నిండు నూరేళ్ల జీవితాన్ని ఆనందంగా ఉరికంబానికి అంకితం చేసిన మహా దేశభక్తుడు భగత్ సింగ్ అన్నారు.

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకోసం విరాళం అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో పుట్టిపెరిగి మేడ్చల్ జిల్లా జవహర్ నగర్‌లో స్థిరపడ్డ కాంగ్రెస్ నాయకులు నాయకపు భాస్కర్ సొంత గ్రామం ఓలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల కోసం రూ.10 వేల 116లు విరాళాన్ని నిర్వాహకులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తాను పుట్టిపెరిగిన గ్రామం లో నిర్వ హిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు తన వంతు విరాళం అందజే ఓసిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ దుర్గామాత నిర్వాహక కమిటీ సభ్యులు రమేష్, శ్రీనివాస్, యాదవ రెడ్డి, రామకృష్ణ, యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ కస్తూరి బాయి బాలికల పాఠశాలలో శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ చెట్ల విత్తనాలు మట్టిలో కలిపి చిన్న చిన్న మట్టి బాల్స్ తయారు చేశారు. ఈ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు రవిచంద్రన్ ఆదేశాల మేరకు సీడ్ బాల్స్ తయారు చేశామన్నారు. దాదాపు పదివేల సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగిందని ఇందుకు సహకరించిన విద్యార్థినులు, వాసవి క్లబ్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వినూత్న ఆలోచనతో వివిధ రకాల చెట్ల విత్తనాలు ఉపయోగించి మట్టి బాల్స్ తయారు చేసి వాటిని అటవీ అటవీ శాఖ వారికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ యూత్ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్, కోశాధికారి కాపర్తి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

మాజీ కౌన్సిలర్ ను పరామర్శించిన బీఎస్పీ నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని మాజీ కౌన్సిలర్ నమిలికొండ రాజయ్య తండ్రి ఇటీవల మరణించగా శనివా రం బీఎస్పీ నాయకులు పరామర్శించారు. చిత్రప టానికి నివాళులర్పించారు. కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యం ఇవ్వాలని కోరారు. బీఎస్పీ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, ఎలగందుల శంకర్, సుధాకర్ పాల్గొ న్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ మం డలా ధ్యక్షుడు దొంత రవేణి మహేష్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు శనివా రం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేశారు..నిర్మాణం మర్చారు..!

- **మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహంపై నీలినీడలు**




నవతెలంగాణ-బెజ్జంకి

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి శంకుస్థాపన చేశారు..నిర్మాణం మర్చారనే విమర్శలు మండలంలో వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవరణం వద్ద 2023 ఏప్రిల్ 5న మహనీయుల ఉత్సవ కమిటీ అధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి అప్పటి ప్రజాప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. సుమారు ఏడాదిన్నర గడిచిన విగ్రహ నిర్మాణ పనులపై నీలినీడలు కమ్ముకున్నాయని ఇప్పటికైనా ప్రజా సంఘాల నాయకులు విస్మరిం చకుండా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణ పనులను ప్రారంభించాలని పలువు రు సూచించారు.

ప్రజా సంఘాల తీరుపై పలువురి అసహనం

మహనీయుల జయంతోత్సవాల సమయంలోనే ప్రజా సంఘాల నాయకులు హడావిడి చేస్తారని మహనీయుల సిద్దాంతాలు, ఆశయాలపై అచరణ మాత్రం అంతం తేనని మండలంలో పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా సంఘాల నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాట మానుకుని నిస్వార్థంతో మహనీ యుల ఆశయాల సాధనకు కృషి చేయాలని పలువురు సూచిస్తున్నారు.

విగ్రహ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటాం..



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణానికి హంగు ఆర్భాటాలతో ప్రజా సంఘాల అధ్వర్యంలో ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశాం. విగ్రహ నిర్మాణ పనులపై ప్రజా సంఘాల నాయకులు కనీసం ఊసేత్తడం లేదు. విగ్రహ నిర్మాణం చేపట్టడమా..? లేక విరమించుకోవడమా..? విషయంపై ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటాం.

-దీటీ బాలనర్స్, ఏఐఏవైఎస్ మండలాధ్యక్షుడు, బెజ్జంకి

తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని తరలిస్తే ఊరుకునేది లేదు

-జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

కొమురవెల్లి మండలంలోని తపాస్పల్లి రిజర్వాయర్ ప్రతిపాధిత ఆయకట్టు పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలి మిట్ట, జనగామ జిల్లా బచ్చన్న పేట మండలంలోని చెరువులను గోదావరి జలాలతో నింపిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. విలేకరులతో ఎమ్మెల్యే శనివారం ఫోన్లో మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు ప్రాంతంలోని చెరువులు నింపేందుకు తపాస్పల్లి రిజర్వాయర్‌ను సందర్శించి అక్కడి నుంచి తమ ప్రాంతానికి నీటిని తీసుకుపోయేందుకు మెయిన్ కాల్వల వద్ద ఉన్న గేట్ వాల్‌ను కార్యకర్తలతో విప్పించడం సరికాదన్నారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలి మిట్ట మండలాలలోని చెరువులను గతంలో లాగా నింపాలన్నారు. చేర్యాల ప్రాంత ప్రయోజనాల కోసం నిర్మించిన తపాస్పల్లి రిజర్వాయర్ ఇక్కడి రైతులకు ఉపయోగపడ్డ తర్వాత ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లితే బాగుంటుందన్నారు. సకాలంలో వర్షాలు లేక ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదుల అధికారలు తక్షణమే స్పందించి చేర్యాల ప్రాంత చెరువులు నింపాలని లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

జాతీయ ఆహార భద్రత చట్టంపై సమీక్ష

- **రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి**



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు జిల్లా అధికారులతో అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జాతీయ ఆహార భద్రత చట్టం-2013 జిల్లాలో అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ద్వారా జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం తీసుకున్న చర్యలను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మెన్, సభ్యులు మాట్లాడుతూ చట్టం ప్రకారం జిల్లాలోని నిరుపేదలకు ఆహార భద్రత కార్డుల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన మొత్తంలో 100శాతం రేషన్ సరుకులను అందించాలని అన్నారు. హాస్టల్లో మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం వివిధ రకాలైనవి అందించాలని అన్నారు. పిల్లలు బరువుకు తగ్గట్టు ఎత్తు పెరిగేలా ప్రణాళిక బద్ధంగా అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందించాలని బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందజేయడం పట్ల నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి.. మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం 2013ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చర్యలు తీసుకుంటదని అన్నారు. మెనూ ప్రకారం హాస్టల్లల్లో పౌష్టిక ఆహారం అందేలా పర్యవేక్షిస్తామని, విద్యార్థులే కేంద్రంగా సంపూర్ణంగా ఆరోగ్యవంతంగా ఎదిగేలా పౌష్టికాహార కల్పన, ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకొని ఆరోగ్యవంతమైన ఎదుగుద లగల పిల్లలు ఉన్న జిల్లాగా సిద్దిపేట జిల్లాను రూపొందిస్తామని ఈ సందర్భంగా కమిషన్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీఓ జయదేవ్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, పౌరసరఫరాల మేనేజర్ ప్రవీణ్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిడబ్ల్యూఓ శారద, డి ఎం అండ్ హెచ్ ఓ, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, రెసిడెన్షియల్ స్కూల్లో డీసీఓలు తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గానికి లోక్ అదాలత్ సరైన వేదిక

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి**



నవతెలంగాణ-సిద్దిపేట

క్షణికావేశంలో చేసిన తప్పులను, పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ సరైన వేదిక అని న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సిద్దిపేట న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా న్యాయమూర్తులు పలు కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక సారి లోక్ అదాలత్‌లో కేసు రాజీ అయితే మళ్లీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బదులు ఒకేసారి లోక్‌అదాలత్‌లో కేసును రాజీ చేసుకుంటే సమయం వృథా అవ్వకుండా ఉంటుందని, ఈ విషయాన్ని న్యాయవాదులు, పోలీసులు ఇరు పార్టీలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. న్యాయవాదులు ఈ లోక్‌అదాలత్‌లో ముఖ్య పాత్ర వహిస్తారని, పార్టీలకు సన్నిహితంగా ఉన్న కారణంగా లోక్ అదాలత్ గురించి కక్షిదారులకు వివరించి అధిక సంఖ్యలో కేసులు రాజీ అయ్యేలా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో 5,240 క్రిమినల్, 61 సివిల్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. 27 మోటారు ప్రమాద కేసుల్లో రూ.2, 52,70,000 (రూ.2కోట్ల57లక్షలు) ఇప్పించినట్లు పేర్కొన్నారు. అదేవిదంగా 69,718 ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ కోర్టులలో మొత్తం 10 బెంచ్‌లను ఏర్పాటు చేసి లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా పలు కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి, న్యాయమూర్తులు మిలింద్ కాంబ్లి, చందన, శ్రావణియాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్థన్‌రెడ్డి, సెక్రటరీ మంతూరి సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు వై రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మణి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి



నవతెలంగాణ-గజ్వేల్

దళిత జాతి అణిచివేత పై ధిక్కార స్వరం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వినిపించినట్లు శనివారం గజ్వేల్ లో ఏర్పాటుచేసిన ఆయన జయంతి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చేబర్తి యాదగిరి అన్నారు. చదువు అందుకోలేని కాలంలో మనుషులకు ఆత్మగౌరవం నిరాకరించిన సమాజంలో తాను జ్ఞానవంతులు అయినట్లు ఆయన గుర్తు చేశారు. తన చుట్టూ తనపై తన సమాజంపై అణిచివేతలకు వ్యతిరేకంగా తన చదువును సాహిత్య రూపంలో సమాజానికి తెలియజేసిన గొప్ప కవి గుర్రం జాషువా అని అన్నారు. అలాగే కవిత వస్తువులను తాను ఎంచుకున్న తీరు కూడా ధిక్కారంగానే ఉండిందన్నారు. సరళమైన భాషలో ఈ ప్రపంచానికి సాహిత్యం అందించారని అన్నారు.. ఈ సాహిత్య ప్రయాణంలో తనకు ప్రశంసలతో పాటుగా అవమానాలు చీత్కారాలు ఎదురైనట్లు చెప్పారు. అయినా ఏనాడు వెనుకడు చేయ కుండా నిరాశ చెందకుండా సాహిత్య రంగంపై తన ముద్ర వేశారని పేర్కొన్నారు. యావత్ సమాజం గుర్రం జాషువా ను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నటువంటి అసమానతల్ని అన్యాయాలను వారి వారి స్థాయిల్లో నిర్మూలించడానికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి పల్లి నాగభూషణం మాదిగ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటేరి బెల్లి శ్యామల, రాష్ట్ర కార్యదర్శి గజ్వేల్ నియోజకవర్గ నాయకులు జోగు రవి, ఎర్ర గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రెండవ జోనల్ అటవీశాఖ క్రీడలు



నవతెలంగాణ-సిద్దిపేట

ఐదు జిల్లాల పరిధిలోని అటవీశాఖ అధికారుల రెండవ జోనల్ క్రీడలు శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శరవనన్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని, క్రమశిక్షణను నేర్పుతాయని, గెలుపు, ఓటములను జీవితంలో ఏ విధంగా ఎదుర్కోవాలో నేర్పిస్తాయని తెలిపారు. ఐదు జిల్లాల నుంచి సుమారు 200 మంది అటవీ శాఖ ఉద్యోగులు పాల్గొంటున్నారన్నారు. రెండు రోజులపాటు అన్ని రకాల క్రీడల పోటీలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రెండవ జోనల్ క్రీడలు సిద్దిపేటలో జరుగుతున్నాయని, క్రీడా స్పూర్తితో ఆటలను ఆడాలని సూచించారు. అనంతరం ఆయన క్రీడలను ప్రారంభించారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, చెస్, క్యారం, టేబుల్ టెన్నిస్, టగ్ ఆఫ్ వార్, షటిల్ పోటీలను నిర్వహించనున్నారు. నాలుగు కేటగిరీల్లో ఈ ఆటల పోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల అటవీ శాఖ అధికారులు శ్రీనివాస్, బాలమని, నికిత, జోజి, ఉద్యోగలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

- **రాష్ట్ర ఉమెన్ రైట్ కౌన్సిల్ చైర్మెన్ నోముల సంపత్ గౌడ్**



నవతెలంగాణ-బెజ్జంకి

మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనమవుతుందని మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా అందరూ కృషి చేయాలని రాష్ట్ర ఉమెన్స్ రైట్ కౌన్సిల్ చైర్మెన్ నోముల సంపత్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని కోరారు. మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం అనందనీయమని పాఠశాల కరస్పాండెంట్ బోనాల పద్మ, పాఠశాల సిబ్బందిని అభినందించారు. మాదకద్రవ్యాల అడ్డుకట్టకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ఎల్లవేళలా దృష్టి సారించాలని సూచించారు. అంతకుముందు మండల కేంద్రంలో ప్రధాన రోడ్లపై మాదకద్రవ్యాల వినియోగం వల్ల తలెత్తే సమస్యలపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. రాష్ట్ర వైస్ చెర్మెన్ లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉమెన్ వింగ్ చెర్మెన్ పుదారి రాజేశ్వరి, జిల్లా చెర్మెన్ నీరజ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కట్యూర్ పాఠశాలలో ప్లేట్స్ పంపిణీ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కట్కూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు, ప్లేట్లు, గ్లాసులు, పెన్నులు, ఆట వస్తువులు వాసవి క్లబ్ వరంగల్ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సిహెచ్ రఘు మాట్లాడుతూ మా కట్యూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ వస్తువులు అందజేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఇట్టి సహకారానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులు తిప్పర్తి నాగేశ్వరరావుకి, వాసవి క్లబ్ వరంగల్ వారికి పాఠశాల బృందం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మాధవి మాట్లాడుతూ..పాఠశాల విద్యార్థులు గుర్తింపు పొందేలా విద్యనభ్యసించాలని, పాఠశాలకు తగిన సహాయ, సహకారాలు కూడా అందజేస్తామని తెలిపారు. రీజినల్ చైర్మన్ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ నాగమళ్ళ వాణి, పలువురు మాట్లాడినారు. అనంతరం పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఐ. వసంత, పాఠశాల విద్యార్థులచే తయారుచేసిన ఎర్త్ బాల్స్ ను వాసవి క్లబ్ వారికి పాఠశాల తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్, వరంగల్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మాధవి, రీజినల్ చైర్మెన్ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ నాగమళ్ళ వాణి, క్లబ్ మెంబెర్ విశ్వేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గము

-జాతీయ లోక్ అదాలత్ లో 1406 కేసులు పరిష్కారం.
-మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మెన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 1406 కేసులు పరిష్కా రం జరిగినవని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మెన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య, ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంకలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్‌అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్ లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రసిక్యూటర్ విజయసుధ బార్ అసోసియేషన్ అధ్యక్షులు.పాండరి , న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, యామిని, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, వివిద బ్యాంక సిబ్బంది, పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా 675 కేసులు పరిష్కారం

నవ తెలంగాణ -దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కం జూడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన 'జాతీయ లోక్ అదాలత్' ద్వారా 675 కేసులు పరిష్కారమైనట్లు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వీ.తరణి తెలిపారు. 14 -బ్యాంకు ,27- క్రిమినల్ ,256 -డ్రంక్ అండ్ డ్రైవ్, 325- ఈ పిట్టీ కేసులతో కలిపి మొత్తంగా 675 కేసులు పరిష్కారమయ్యాయని వెల్లడించారు.

డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ ప్రథమ వర్ధంతి



నవతెలంగాణ-ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండలం ములుగులో ఉన్న కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానా విశ్వవిద్యాలయంలో శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ జయంతి వేడుకల్లో భాగంగా రెండవ రోజు విశ్వవిద్యాలయ ఉప కులపతి డా,, నీరజ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారతరత్న అవార్డు గ్రహీత భారతదేశ హరిత విప్లవ పితామహుడు డా.ఎంఎస్ స్వామినాథన్ ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డా. ఎం పద్మయ డా. ఉషారాణి, యూనివర్సిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

పెద్దమ్మ గుడి అభివృద్ధి సహకరిస్తా



నవతెలంగాణ-నంగునూరు

పెద్దమ్మ తల్లి గుడి అభివృద్ధికి సహకరిస్తానని బీఆర్ఎస్ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామ ముదిరాజ్ సంఘం వారు పెద్దమ్మ గుడి అభివృద్ధి కొరకై వంగ రాజేశ్వర్ రెడ్డిని మర్యాదగాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ గుడి అభివృద్ధికి సహకరిస్తాని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గట్టు బాలయ్య, సభ్యులు గట్టు లక్ష్మయ్య, గట్టు రాములు, ఆకుల కనకయ్య, కాలకుంట్ల రాజు, కాలకుంట్ల శ్రీను, తేలు రమేశ్ ,తేలు సురేశ్ తదితరులు, పాల్గొన్నారు.

అస్తమించిన సాహిత్య శిఖరం

-ప్రముఖ అంబేద్కరిస్ట్ డాక్టర్ బోయి విజయభారతి మృతి తీరనిలోటు
- సీనియర్ జర్నలిస్టు బందారు రాజు



నవతెలంగాణ- రాయపోల్

తెలుగు అకాడమీ పూర్వపు డైరెక్టర్ బోయి విజయభారతి అస్తమయం సమాజానికి తీరనిలోటని సీనియర్ జర్నలిస్టు బండారు రాజు అన్నారు. డాక్టర్ బోయి విజయభారతి మృతి పట్ల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బహుజన వర్గాలకు నిరంతరం నిఘంటువులా పనిచేసిన వాళ్లలో ప్రథమురాలిగా బోయి విజయభారతి నిలుస్తుందని అన్నారు. పాత్రికేయుడిగా పని చేసిన కవి బోయి భీమన్న కూతురుగా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని తెలిపారు. విజయ భారతి సేవలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమేనని పేర్కొన్నారు. ఆమె మరణం దళిత బహుజన వర్గాలకు తీవ్ర లోటని పేర్కొన్నారు

యాస భాషతో 'కల్లు కాంపౌండ్ 1995'

- **సినిమా డైరెక్టర్ ప్రవీణ్**



నవతెలంగాణ-సిద్దిపేట

మన భాష... మన యాస... మన సినిమా 'కల్లు కాంపౌండ్ 1995' అని, ఈ సినిమా మన చుట్టుపక్కలో ఇళ్లలో జరిగిన విధంగానే ఉంటుందని, సిద్దిపేటకు చెందిన అర్జున్ రెండవ హీరోగా చేశారని, ప్రేక్షకులు సినిమాను ఆదరించాలని సినిమా డైరెక్టర్ ప్రవీణ్ కోరారు. శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో సినిమా షూటింగ్ జరిగిందని తెలిపారు. కల్లు యొక్క గొప్పతనాన్ని ఒక పాట రూపంలో ప్రదర్శించినట్లు తెలిపారు. హీరో గణేష్ మాట్లాడుతూ చాలా మంచి సినిమా అని, గతంలో 10 సినిమాల వరకు కన్నడంలో మొదటిసారి తెలుగు సినిమాలో హీరోగా నటించినట్లు తెలిపారు. రెండవ హీరో అర్జున్ మాట్లాడుతూ సినిమాలో తెలంగాణ యాసను ఉపయోగించినట్లు తెలిపారు. అక్టోబర్ నెలలో సినిమా విడుదల కానున్నదని, విడుదల చేసే తేదీలను త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.

పటాన్‌చెరు పట్టణంలో నేడు ఉచిత మెగా మెడికల్ క్యాంపు

నవతెలంగాణ - పటాన్‌చెరు

పట్టణంలో నేడు (ఆదివారం) ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మంజీరా విజ్ఞాన కేంద్రం, అమేధా హాస్పిటల్స్ నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని అమేధా హాస్పిటల్స్ సౌజన్యంతో మంజీర విజ్ఞాన కేంద్రం, సీఐటీయూ నిర్వహణలో శ్రామిక్ భవన్‌లో ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో 10 రకాల జబ్బులతో పాటు వివిధ రకాల టెస్టులు, అవసరమైన వారికి ఉచితంగా మందులు సైతం అందజేయున్నట్లు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి సీఐ ప్రవీణ్ రెడ్డి, అమేధ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు వస్తున్నట్లు పటాన్‌చెరు పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

రామాలయం పునరుద్ధన చేపట్టిన పాలకవర్గం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న మహోన్నతమైన పురాతన రామాలయాన్ని ఆలయ పాలకవర్గ సభ్యులు ఆలయ పునరుద్దణ చేపట్టారు. దశవతారాల రూపంలో దేవదేవుండ్ల విగ్రహాలతో, విజయదశమి (దసరా) పండుగ వరకు రూపుదిద్దుకుంటుందని పాలకవర్గ సభ్యులు తెలిపారు. దసరా పండుగ రోజున కుటుంబ సమేతంగా రాములవారిని దర్శించుకుకోవచ్చని తెలిపారు. దసరా రోజు పాలపిట్ట దర్శనం ఉంటుందని, ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. 15వ వార్డ్ కౌన్సిలర్ రామునిగారి శ్రీశైలం గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ఈ ఆలయము ఒక భక్తుని సహకారంతో చక్కగా రూపుదిద్దుకుంటుందని రాములవారి ఆలయ కమిటీ అధ్యక్షులు బజార్ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం ప్రశాంత్ కుమార్, శివ, వెంకటేష్, పాల్గొన్నారు.

ఉమా కేదారేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ -పాపన్నపేట

ఉమా కేదారేశ్వర క్షేత్రం నాగ్సాన్‌పల్లి గ్రామంలో శనివారం శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొమ్మ ప్రసాద్ గుప్తా దంపతులు స్వామి వారికి పాదపూజ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ శర్మ, శ్యాంసుందర్ శర్మ, రామ్ శర్మ, యాబన్న గుప్తా, నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, ప్రసాద్ గుప్తా, రవీందర్ గుప్తా, వీరేశం గుప్తా, రమేష్ గుప్తా, కృష్ణమూర్తి గుప్త, భూషణం గుప్తా వీరేశం గుప్తా, రామాంజనేయులు, సాయిబాబా, మహేందర్, తదితరులు పాల్గొన్నారు,

గీతా స్కూల్‌లో శరన్నవరాత్రి వేడుకలు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ గీతా స్కూల్‌లో ముందస్తు శరన్నవరాత్రి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు "మహిషాసుర మర్దిని" నాటక రూపకాన్ని ప్రదర్శించారు. తొమ్మిది అవతారాల్లో అందంగా ముస్తాబైన చిన్నారులు నవదుర్గలుగా శాంత, రౌద్ర రసాలను పండించారు. మహిషాసురున్ని సంహరించే మహిషాసుర మర్ధినిగా 4వ తరగతి చిన్నారి సహస్ర చక్కటి అభినయాన్ని ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకట కృష్ణారావు దేవీ నవరాత్రుల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన దళిత సంఘ నేతలు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను, కమిషన్ సభ్యులు రాంబాబు, లక్ష్మీ నరసింహులు, శంకర్‌లను దళిత సంఘాల నేతలు కలిశారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ డి బిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాష్ సంజీవ్ నిజాంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లాలో ఎస్సీ ఎస్టీల మీద జరుగుతున్న దాడులను అరికట్టాలని ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన భూ వివాదాలు పరిష్కరించాలని విన్నవించగా, సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కొత్త మ్యాన్‌హెూల్ కవర్‌ల ఏర్పాటు

నవతెలంగాణ - తూప్రాన్

పురపాలక సంఘ పరిధిలో పలు వార్డుల్లో పాత డ్యామేజ్ మ్యాన్‌హెూల్ కవర్‌లను తొలగించి,కొత్త మ్యాన్‌హెూల్ కవర్‌లను వేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్‌ల ఆదేశాల మేరకు పలు వార్డుల్లో పాత డ్యామేజ్ మ్యాన్‌హెూల్ కవర్‌లను తొలగించి, కొత్త మ్యాన్‌హెూల్ కవర్‌లను వేశారు. రిపేరులో వున్న మ్యాన్‌హెూల్‌లకు మున్సిపల్ సిబ్బంది మరమ్మత్తులు చేశారు.

6వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

నవతెలంగాణ-తూప్రాన్

మున్సిపాలిటీలోని 6వ వార్డు ట్రెండ్స్ వీధిలో నూతన సీసీ రోడ్డు పనులను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ నిధుల ద్వారా రూ.10 లక్షలతో ఆరో వార్డులో నూతనంగా సిసి రోడ్డు పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, చింత రవీందర్ రెడ్డి, కోడిప్యాక నారాయణ గుప్తా, బాణాపురం రాజు, మామిడి వెంకటేష్,రఘుపతి, మేనేజర్ రఘువరన్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, ఉమర్, అనిల్ అజర్, పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు సభ్యత్వాల నమోదు

జిల్లా అధ్యక్షులు రాజగోపాల్



నవతెలంగాణ-తూప్రాన్

మండలంలో పలు పాఠశాలలో ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం 5 డిఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. అసంబద్ధంగా ఉన్న జీవో 25ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. పలు గ్రామాల్లోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య, మండల అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఐలేని, రాష్ట్ర కార్యదర్శి మహేందర్ రెడ్డి, నాయకులు రాఘవేందర్, గోపాల్, జబ్బార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే శిక్షణలో రాణిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-నిజాంపేట

కరాటే మనిషి ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కరాటే మాస్టర్ సంపత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఓపెన్ జిమ్ ఆవరణలో కరాటే శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని, చిన్నతనం నుంచి ఏదైనా సులభంగా నేర్చుకోవచ్చన్నారు. ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయన్నారు. విద్యార్థులు కరాటేశిక్షణలో మంచి నైపుణ్యాన్ని సాధిస్తున్నారన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-సదాశివపేట

బిగ్ టీవీ ఆధ్వర్యంలో బాలాజీ హాస్పిటల్ వారి సహకారంతో సదాశివపేట పట్టణములోని బసవ సేవ సాధన్ ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చెర్మెన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, సీడీసీ చైర్మెన్ గడిలా రాంరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కాగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన ఉచిత మెగా వైద్య శిబిరంలో బాలాజీ ఆసుపత్రికి చెందిన అనుభవజ్నులైన గైనకాలజిస్టేషన్, జనరల్ పిజీషియాన్, క్రిటికల్ కేర్ ఏమర్జెంజి డాక్టర్ లు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిగ్ టీవీ యాజమాన్యానికి.. అలాగే సహ కరించిన బాలాజీ ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య సిబ్బ oదికి పలువురు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ లు పిల్లోడి విశ్వనాథం,గుండు రవి,శంకర్ గౌడ్,విద్యాసాగర్,చిల మల్లన్న,బీజేపీ యువ నాయకుడు నరేన్ దేశ్పాండ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్‌కి బోర్‌మోటార్ అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

జామయమ్మ జగ్గారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి తోపాజి అనంత కిషన్ బోర్ మోట ార్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి మాజీ ఏమ్మెల్యే తూర్పు జయ పకాశ్‌రెడ్డి ఆదేశాలతో స్థానికంగా దసరా వేడుకల నిర్వహణ కోసం అంబేద్కర్ భవన్‌ని అద్దెకు తీసుకున్నట్టు చెప్పారు. అయితే అంబేద్కర్ భవన్‌లో గత ఎండాకాలం నుంచి బోర్ మోటార్ పని చేయట్లేదని గంగేరి శ్రీహరి ద్వారా విషయం తెలుసుకుని.. జామయమ్మ జగ్గారెడ్డి ట్రస్ట్ తరపున బోర్‌మోటార్‌ను అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్ర మంలో సుధాకర్, కాషాపగా ఇమ్మయ్య, బంగారు కృష్ణ, ఎల్. వేణు గోపాల్, ఏరోళ్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



నవతెలంగాణ-నార్సింగి

అధికారంలో ఉన్న వారు ప్రజా సంక్షేమం కోసం పాటు పడాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ మండల నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వార్డు సభ్యుడు, మండల నాయకుడు జోగు జీవన్ కుమార్‌లు మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం జరిగిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ అధికారిక కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. మంత్రి కొండా సురేఖ పాల్గొన్న కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించని అధికారిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి , ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొన్న కార్యక్రమంలో గత ఎన్నికలలో డిపోజిట్ కూడా దక్కని చెరుకు శ్రీనివాస్ రెడ్డికి నియోజక వర్గ ఇంచార్జి అని పేర్కొంటూ స్టేజ్‌పైకి పిలవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలే ఆయనకు ప్రోటోకాల్ ఇవ్వలేదని ఎద్దేవా చేసారు. రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని, పేద ప్రజల ఇళ్లను కూలుస్తున్నారని , రాష్ట్ర నిర్మాణ రంగాన్ని కుదేలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, ఎస్సి సెల్ అధ్యక్షులు రోమాల రాజు, మైనారిటీ నాయకులు ఎండి ముజీబ్, నరేందర్, ఆంజనేయులు, అంజయ్య పాల్గొన్నారు

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

సుమారు 11 కిలోల గంజాయి స్వాధీనం



నవ తెలంగాణ-పటాన్ చెరు

పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ పరిధిలో వేరు వేరు చోట్ల గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. ఉత్తం ప్రదేశ్ రాష్ట్రం బనారస్‌కు చెందిన శంభు సింగ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లాకు చెందిన పట్టాష హర్షవర్ధన్ ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. శుక్రవారం ఒక వ్యక్తి నుంచి 670 గ్రాముల గంజాయి, శనివారం మరో వ్యక్తి నుంచి 10.198 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం



నవతెలంగాణ-నార్సింగి

ప్రపంచ హృదయ దినోత్సవం, ప్రపంచ రేబిస్ దినోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో దీర్ఘకాలిక రోగాలైన బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ షుగర్, బీపీ ఉన్నవారు సరైన సమయంలో చికిత్స చేయించుకోవాలన్నారు. బీపీ నియంత్రణలో లేకపోవడం వల్ల గుండె సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. రక్త నాళాలలో కొవ్వు చేరి బీపీ నియంత్రణలో ఉండదని, దాని వల్ల గుండెపై అదనపు భారం పడి గుండె జబ్బుల బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. సరైన సమయంలో పరీక్షలు జరిపి చికిత్స తీసుకుని గుండె సమస్యలను నియత్రించ వచ్చని అవగాహన కల్పించారు. పెంపుడు జంతువులకు కూడా యాంటీ రేబిస్ టీకా ఇప్పించాలని వైద్యాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రేణుక, హెచ్ఈఓ శ్రీనివాస్, హెచ్ఎస్ ఉమా రాణి, ఏం.ఎల్.హెచ్.పి ప్రసన్న, స్టాఫ్ నర్స్ లక్ష్మి బాయి, హెచ్ ఏ కృష్ణా గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.